



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States






సంపుటి : 23 | సంచిక : 182 | ది.21-9-2024 | విజయవాడ | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## ప్రతి కుటుంబానికి సంక్షేమం....ప్రతి ఇంటికి ప్రభుత్వ ఫలాలు

### ప్రకాశం జిల్లా, మద్దిరాలపాడు 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

- అక్టోబర్ నెలంతా గ్రామసభల ద్వారా అర్హులకు పింఛన్లు
- కల్లుగీత కార్మికులకు మద్యం దుకాణాల్లో 10 శాతం రిజర్వేషన్
- తప్పులు చేసి ఎదురుదాడి చేస్తే చూస్తూ ఊరుకోం...చర్యలకు వెనుకాడం
- వెంకన్న లడ్డూలో కల్తీ నెయ్యి వాడారు....తిరుమల పవిత్రతను పూర్తిగా దెబ్బతీశారు
- కల్తీ నెయ్యితో దేవుడికి నైవేద్యం పెట్టి...తప్పు చేయలేదని బుకాయింపా?




**ప్రకాశం జిల్లా/మద్దిరాలపాడు,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** ప్రతి ఇంటికి ప్రభుత్వ ఫలాలు అందాలి...ప్రతి కుటుంబానికి సంక్షేమం అందాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గత పాలకుల దోపిడీ, దౌర్జన్యాలు, దుర్మార్గాలతో గాడితప్పిన రాష్ట్రాన్ని మళ్లీ గాడిన పెట్టేందుకు యజ్ఞంలా పని చేస్తున్నామని, నిండు మనసుతో ప్రజలు ఆశీర్వదిస్తే రాష్ట్రాన్ని నెంబర్ 1గా చేసి చూపుతామని స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా, మద్దిరాలపాడులో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో సిఎం పాల్గొన్నారు. గ్రామంలో ప్రజల ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ పరిస్థితులు, యోగ క్షేమాలను గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని ఆంజనేయస్వామిని దర్శించుకున్న అనంతరం గ్రామస్తులతో ముఖాముఖి నిర్వహించి అక్కడికక్కడే సమస్యలను పరిష్కరించారు. అనంతరం ప్రజలనుద్దేశించి సీఎం చంద్రబాబు ప్రసంగించారు.

**బలవంతంగా సభలకు రావాలనే వేధింపులు లేవు..** "నేను చాలా మంది సీఎంలను చూశాను కానీ...గత ప్రభుత్వంలో ఉన్నటువంటి సీఎంను ఎప్పుడూ చూడలేదు. ఎప్పుడైనా ప్రజల మధ్యకు వచ్చారా.? మీ సమస్యలు అడిగి తెలుసుకున్నారా? పరిష్కరించారా? ఎక్కడికన్నా వెళ్తే ఆ పరిసరాల్లో చెట్లు నరికించేవారు...ప్రజలు ఎవరూ చూడకుండా పరదాలు కట్టించేవారు. ఇష్టమున్నా, లేకున్నా ప్రజలు ఆయన సభలకు రావాలి. లేదంటే ఇంటికి వచ్చే నీళ్లో, రేషన్ కట్ చేస్తారు. ఆ అరాచకాలన్నీ భరించలేక ప్రజలు వారి ప్రభుత్వాన్ని భూస్థాపితం చేశారు. పాలనలో మార్పులు తీసుకొచ్చి, ప్రజలకు మరింత సేవ

- 8లో

## జర్నలిస్టు సంక్షేమ పథకాలు పునర్ధరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది

- ఏ.పీ.ఎం.పీ.ఏ.నాయకులకు రాష్ట్ర మం త్రులు కోలుసు పార్థసారధి, నారా లోకేష్ ల హామీ





**విజయవాడ,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** గత ప్రభుత్వం హయంలో ఆగిపోయిన జర్నలిస్టుల సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం మరింత మెరుగ్గా తయారు చేసి పునర్ధరించనున్నట్లు రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు తమని కలసిన ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసి యేషన్ (ఏ.పీ.ఎం.పి.ఏ.) నాయకులకు తెలిపారు. సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ని రాష్ట్ర సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ నేతృత్వంలో ఏ.పీ.ఎం.పీ.ఏ. నాయకులు కలిశారు. ఈ సందర్భంగా వారు జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. మీడియా అక్రిడిటిషన్లు సకాలంలో డిసెంబర్ 31 కల్లా ఇచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని మంత్రి నీ కోరారు. జర్నలిస్టుల బీమా సౌకర్యం రూ 10 లక్షలు నుంచి 20 లక్షలకి పెంచి పునరుద్ధరించాలని కోరారు. విలేకరుల ఇళ్ల స్థలాలు, ఇళ్లు, అలాగే విలేకరుల వృత్తిలో 20 సంవత్సరాలు నిండిన వారికి పలు రాష్ట్రాల్లో అందిస్తున్న విధంగా ప్రతి నెల రు.10,000 పెన్షన్ సౌకర్యం కల్పించాలని వారు మంత్రి ని కోరారు. హెల్త్ కార్డు అప్లోడ్లలో వస్తున్న ఇబ్బందులను తొలగించాలని వారు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సారధి మాట్లాడుతూ తమ ప్రభుత్వము అధికారులకు వచ్చిన నెల రోజులలోనే జర్నలిస్టుల హెల్త్ కార్డుల జి . ఓ. ఇష్యూ చేశామన్నారు. జర్నలిస్టు సమస్యలు పరిష్కారానికి చంద్రబాబు నాయుడు నాయకత్వం లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. అనంతరం ఏ.పీ. ఎం.పీ.ఏ.నాయకులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను వారి నివాసం తాడేపల్లిలో కలిశారు.

### మీ సమస్యలపై నాకు అవగాహన ఉంది తప్పనిసరి గా పరిష్కరిస్తాం -రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ హామీ

మీ సమస్యలపై నాకు అవగాహన ఉంది తప్పనిసరి గా వాటిని పరిష్కరిస్తామని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఏ పి ఎమ్ పి ఏ)రాష్ట్ర నాయకులకు హామీ ఇచ్చారు. ప్రధాన సమస్యలతో పాటుగా వార్షిక ఆదాయాలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం లోనే సంతోషాన్ని వెతుక్కుంటున్న మీడియా ప్రతి నిధుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థలలో ఫీజు రాయితీ రాష్ట్రస్థాయిలోనే జీవో ఇచ్చి పునరుద్ధించవలసిందిగా వారు మంత్రి లోకేష్ ను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మన్నె సోమేశ్వరరావు, ఇస్క రాజేష్, రాష్ట్ర కార్యదర్శి యేమినేని వెంకటరమణ, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు బొడ్డు విజయ్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు మరకాల గోపి, సెక్రటరీ కళ్యాణపు సూర్య ప్రకాష్ రావు, పి ఆర్ ఓ మెటికల శ్రీనివాస రావు, జర్నలిస్ట్ వెంకటేశ్వరరావు తదితరులు మంత్రులను కలిసిన వారిలో ఉన్నారు.






# కూటమి ప్రభుత్వ శత దినోత్సవ సంబరాలు



**విస్సన్నపేట,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో కూటమి మంచి ప్రభుత్వ పరిపాలన ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు సువర్ణ శత దినోత్సవ పాలన గుర్తు చేస్తూ ఎన్టీఆర్ జిల్లా టిడిపి కార్య నిర్వాహ కార్యదర్శి నెక్కలపు శ్రీనివాసరావు స్టిక్కర్లు కరపత్రాలు డోర్ టు డోర్ అందించారు. పింఛన్లు అందుకుంటున్న వారిని అందుతున్న విధానాన్ని వారు సంతృప్తి చెందుతున్నామని చెప్పడంతో హర్ష వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పింఛన్లు ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి నాలుగు వేల రూపాయలు ఇవ్వటం ఒక ఎత్తైతే మొదటి నెల ప్రతి పింఛన్దా రుడికి 7000 ఇవ్వటం చరిత్ర అని విజనరీ కలిగిన నాయకుడు మన చంద్రబాబు నాయుడు కే చెల్లిందన్నారు. సుదీర్ఘ అనుభవం కలిగిన ఆయన విభజిత ఆంధ్ర ప్రదేశ్ మూడవ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత మొదట వచ్చిన ఒకటవ తారీకు కు మండల పరిధిలో వికలాంగ వృద్ధాప్య వితంతు ఒంటరి మహిళ చేనేత గీత డప్పు కళాకారులు హెచ్ఐవి బాధితులు తల సేమియా వ్యాధిగ్రస్తులు పక్షవాత పీడితులు తదితర 83 12 మంది పింఛన్దారులకు 5,64,81,5 00 రూపాయలు రెండవ నెల మూడవ నెల 3 44 44 000 నేరుగా ప్రతి అవ్వకు తాతకు వితంతువుకు వికలాంగుల సోదర సోదరీమణులకు చేనేత గీత కార్మికులకు తదితరులకు మూడు నెలలో కలిపి ఒక విస్సన్నపేట మండలంలోని 12 53 69 500 కోట్ల రూపాయలు వంద రోజులలో అందించడం జరిగింది అన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వలనే ఇది సాధ్యమైంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్ వెంకటరమణ మండల తాసిల్దార్ కే లక్ష్మి కళ్యాణి గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు ఈవో హరికృష్ణ టిడిపి జిల్లా మహిళా కార్యనిర్వాహక కార్యదర్శి నాదెండ్ల నాగమణి యువ నాయకులు మురుగుల ప్రసాద్ లలితా రామకృష్ణ మొత్తం శెట్టి వంశీ రెడ్డి వెంకటేశ్వరరావు ఆకుల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ విద్యావృక్షం నీడలో నేర్చుకున్న విద్య తో మేధావులుగా ఎదగాలి - శ్రీశ్రీ డైరెక్టర్ వెంకట్



**విస్సన్నపేట,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** స్థానిక శ్రీ శ్రీ విద్యా సంస్థల లో ఫ్రెషర్స్ డే కార్యక్రమం నైనానందకరంగా విద్యార్థిని విద్యార్థుల కేరింతలతో ఆహ్లాదకరంగా జరిగింది. ఎల్లో రెడ్ గ్రీన్ కండువాలతో యువత ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ శ్రీ డైరెక్టర్ వెంకట్ మాట్లాడుతూ కళాశాలలో చదువుకునే విద్యార్థి అంటే విద్య గురించి సమాజం గురించి నేర్చుకునే వయసు అని మంచి నడవడికతో క్రమశిక్షణ పట్టుదల అకుంఠితదీక్షతో పాటు ఇష్టంగా చదువుకొని మంచి ర్యాంకులు సాధించి మన శ్రీశ్రీ విద్యావృక్షం నీడలో విద్యతో కూడిన విజ్ఞానాన్ని సముపార్జించిన ప్రతి ఒక్కరు అత్యున్నత స్థాయికి ఎదగాలని కోరుకోవడం జరుగుతుందన్నారు. తమ వద్ద విద్య నేర్చుకున్న వాళ్ళు దేశ విదేశాలలో పారిశ్రామికవేత్తలుగా శాస్త్రవేత్తలుగా డాక్టర్లుగా ఐపీఎస్ ఐఏఎస్ ఐఆర్ఎస్ ఐ ఎఫ్ ఎస్ పలు రంగాలలో ఉద్యోగాలు చేస్తున్నప్పుడు తదితర పోస్టులలో వారు సేవలందిస్తున్నప్పుడు మీరు చదువుకున్న చదువుతో వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులకు మీరే అంకురార్పణ చేసినప్పుడు మీరు వేసిన అడుగు మా చెవులను తాకినప్పుడు మేము పడే ఆనందం మా కంటి నుండి జాలు వారే ఆనంద భాష్పాలు శ్రీ శ్రీ కుటుంబ సభ్యుడిగా ఎప్పటికీ మర్చిపోలేనివిగా ఒక అవార్డుగా గుర్తుంటాయి అన్నారు. ప్రతి విద్యార్థి ఒక హీరోగా ఎదగాలని కన్నవారికి జన్మభూమికి విద్య ను మాకు మంచి పేరు తేవాలని ఎల్లప్పుడూ కోరుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ సంస్థ డైరెక్టర్లుపూర్ణచంద్రారెడ్డి రాజేశ్వరరెడ్డి ఆర్ పి విశ్రాంత తెలుగు అధ్యాపకులు ముంగా జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలు నడిపించాలని ఎంహెచ్ఓ కు క్లాప్ డ్రైవర్స్ వినతి

● 4 రోజుల్లో చెత్త సేకరణ వాహనాలన్నీ వినియోగిస్తామని ఎంహెచ్ఓ హామీ



**కాకినాడ, సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** కాకినాడ నగర పాలక సంస్థ పరిధిలో గల క్లాప్ వాహనాల నడిపించాలని, డ్రైవర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని శుక్రవారం మధ్యాహ్నం సిఐటియు ఆధ్వర్యంలో క్లాప్ వాహన డ్రైవర్స్ నగర పాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డా. పృథ్వి చరణ్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకుడు, క్లాప్ వాహన డ్రైవర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు పలివెల వీరబాబు మాట్లాడుతూ క్లాప్ వాహనాలు నిలిచిపోవడం పట్ల ఉద్యోగ భద్రత ఏమవుతుందోనని డ్రైవర్స్ ఆందోళన గా ఉన్నారని తెలిపారు. దీనిపై ఎంహెచ్ఓ మాట్లాడుతూ డ్రైవర్స్ ఆందోళన చెందనవసరం లేదని, 4 రోజుల్లో చెత్త సేకరణ వాహనాలన్నీ వినియోగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కన్వీనర్ మలక వెంకట రమణ, క్లాప్ వాహన డ్రైవర్స్ యూనియన్ నాయకులు సంతోష్, విక్టర్, ఇస్మాయిల్, భద్ర, కొండబాబు, గంగాధర్, శ్రీనివాస్, పూర్ణ, దుర్గా ప్రసాద్, కొండబాబు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# కనిగిరి నియోజకవర్గానికి ఇరిగినేని సేవలు చిరస్మరణీయం

● ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి





**కనిగిరి,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం మోపాడు గ్రామంలో శుక్రవారం మాజీ శాసనసభ్యులు, కీర్తిశేషులు, స్వర్గీయ ఇరిగినేని తిరుపతి నాయుడు 86వ జయంతి సందర్భంగా కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మోపాడు గ్రామంలోని ఘాట్ వద్ద, మోపాడు, బొట్లగూడూరు లోని పెద్దాయన విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతు 3 సార్లు కనిగిరి శాసనసభ్యునిగా ఎన్నికయ్యారని,ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న ఏకైక వ్యక్తి ఇరిగినేని అని, నియోజకవర్గంలో చిరస్థాయిగా నిలిచిపోయారని, నియోజకవర్గంలో ఆయన సేవలు చిరస్మరణీయమని, ఇరిగినేని రాజకీయ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు కొండిశెట్టి వెంకటరమణయ్య, యలమందల రహీముల్ల, ఇరిగినేని కుటుంబ సభ్యులు ఇరిగినేని రవీంద్రబాబు, గుర్రం వెంకటేశ్వర్లు,టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు, పీసీ పల్లి సింగిల్ విండో మాజీ అధ్యక్షులు గడ్డం బాలసుబ్బయ్య, యారవ శ్రీనివాసులు, మాజీ జెడ్పిటిసి మోరుబోయిన హుస్సేన్ రావు, జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ షరీఫ్, దేవరపు మాల్యాద్రి,పచ్చావా బాబు, కోటపాటి నరసింహారావు, యరసింగ్ రాయుడు, మట్లే రాహుల్, తదితర టిడిపి శ్రేణులు, ఇరిగినేని అభిమానులు, భారీ సంఖ్యలో పాల్గొని పెద్దాయనకు నివాళులర్పించారు.

# వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి 3,00,000 వికాస్ విద్యాసంస్థల అధినేత నరేడ్ల నర్సిరెడ్డి



**విస్సన్నపేట,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** వికాస్ విద్యాసంస్థల తరపున 3 లక్షల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేసినట్లు సంస్థల అధినేత నరెడ్ల నర్సిరెడ్డి మీడియా సమావేశంలో చెప్పారు. లక్ష రూపాయలు ఇంజనీరింగ్ కాలేజ్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ద్వారా మరియు రెండు లక్షల రూపాయలు ఆంధ్రప్రదేశ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కి అందజేసినట్లు తెలిపారు.

# బీసీల ధర్నా.. మండల కలెక్టర్ల కార్యాలయాల ముట్టడి దిగ్బంధం

● కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల బీసీ సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్



**హైదరాబాద్, సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య మరియు బీసీ సంఘాల పిలుపు మేరకు ఈరోజు కలెక్టర్ ఆఫీసులో మరియు మండల ఆఫీసులు, రాష్ట్ర ప్రభుత్వ ఆఫీసులను దిగ్బంధము చేసి మెమొరండం సమర్పించడం జరిగింది. ఇందులో భాగంగా శేరిలింగంపల్లి మండల రెవెన్యూ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు భేరి రామచంద్రర్ యాదవ్ ఆధ్వర్యంలో బీసీ నాయకులు, బీసీ ఫెడరేషన్, శేరిలింగంపల్లి బిసి సంక్షేమ సంఘం, మియాపూర్ బీసీ సంఘం లు కలిసి మెమోరాండం ఇవ్వడం జరిగింది. కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ 42 శాంతం బీసీలకు రిజర్వేషన్ ఇస్తానని రాహుల్ గాంధీ సోనియా గాంధీ రేవంత్ రెడ్డి చెప్పడమే కాకుండా కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘాలు 42% రాబోవు స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ ఇవ్వాలని O.U.కుమార్ మరియు బత్తుల సిద్దేశ్వర్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు అమరాన్ని నిరాహారదీక్ష చేయడమే కాకుండా అన్ని జిల్లాల్లో మండలాల్లో రిజర్వేషన్ అమలు చేయాలని సర్పంచ్ నుండి మేయర్ వరకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డికి డిమాండ్ చేయడం జరిగింది. ధర్నా కార్యక్రమంలో ఎంఆర్ ఓ ఆఫీసులో బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని అదేవిధంగా బడ్జెట్లో మేమెంతో మాకు అంత కేటాయించాలని చట్టసభలలో 50% రిజర్వేషన్ కల్పించుటకు గాని అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి పార్లమెంటుకు పంపించాలని మరియు విద్యా వైద్యం ఉపాధి రోటీకపా మఖాన్ సిద్ధాంతం ప్రకారం బీసీలకు ఎస్సీ ఎస్టీ పేదలందరికీ బడ్జెట్లో నిధులు కేటాయించి సామాజిక న్యాయం జరిగే విధంగా ఖర్చు చేయాలని కోరడం జరిగింది రాజకీయ సామాజిక న్యాయం ము ఖ్యం ఆత్మగౌరవం బీసీలకు కావాలి అందుకుగాను ఈ అగ్రవర్ణాలు అడుక్కుంటే అధికారం ఇవ్వరు అన్ని పార్టీల ఆధిపత్యం వారి చేతుల్లోనే ఉంది అందుకుగాను వేఎమెంతో మాకు అంత మన ఓటు మనమే వేసుకుందామని బీసీలందరూ ఐకమత్యంతో ఏకమై రాజ్యాధికారం దిశగా ఉద్యమం పోరాటం చేయడం జరుగుతుందనీ బేరి రామచందర్ యాదవ్ పేర్కొన్నారు. బీసీ సంఘాలకు బీసీ కులాలకు అభిమానులకు నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పిలుపునిస్తూ అధికారం వచ్చేవరకు మనం విశ్రమించరాదని ఉద్యమమే ఊపిరి పోరాటమే మన లక్ష్యం అధికారమే అంతిమం అని పిలుపునిచ్చారు బేరి రామచంద్ర యాదవ్ బీసీ కులాలన్నీ ఏకం కావాలని మన లక్ష్యం సిద్ధించే వరకు మీతో పాటు నేను ఉంటానని తెలుపుతూ స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ ఇచ్చేవరకు ఎన్నికలను జరగనివ్వమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ తమ సందేశంలో కామారెడ్డి డిక్లరేషన్ 42 శాతం బీసీలకు కేటాయించాలని స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ తప్పకుండా ఇవ్వాలని బడ్జెట్ లో 50% బీసీలకు కేటాయించాలని మేము 56% ఉన్నా మాకు 50% నిధులు ఖర్చు చేయడం లేదు. ఖర్చు చేయాలని విద్యా ఉద్యోగం మరియు ఉపాధి రంగాల్లో పేదలకు న్యాయం చేయాలని కోరడం జరిగింది. చట్టసభల్లో కూడా మాకు 50% రిజర్వేషన్ కావాలని ఆర్కే సాయన్న పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ తో పాటు శేరిలింగంపల్లి బిసి ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి తిరుపతి, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బి కృష్ణ మియాపూర్ అధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్ కార్యదర్శి నరసింహ యాదవ్ శేరిలింగంపల్లి మహిళా అధ్యక్షురాలు వెంకటమ్మ, యువజన సంఘం అధ్యక్షులు , కే నరసింహ యాదవ్, నెహ్రూ నగర్,ఈశ్వర్ గౌడ్, హరికృష్ణ చారి, బీసీ సంఘాల అభిమానులు కార్యకర్తలు నాయకులు పెద్దలందరు పాల్గొని ఎమ్మార్వో ఆఫీస్ కార్యక్రమం జై బిసి బీసీల ఐక్యత వర్ధిల్లాలి 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి వెంటనే స్థానిక ఎన్నికల్లో బీసీలకు న్యాయం చేయాలని స్లోగన్లతో ఎమ్మార్వో ప్రాంగణం మారు మురిగింది. ఎం.ఆర్.ఓ. కి వెఎమోరాండం సమర్పించడంతో విజయవంతం చేయడం జరిగింది.

# క్రీడలు దేశ సమగ్రతకు వారధి లాంటివి

● విద్యార్థి దశ నుంచి ఉన్నత లక్ష్యాలు కలిగి ఉన్నప్పుడే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించి వచ్చు ● ఎంపీపీ కోటేరు లక్ష్మి



**వీరులపాడు, సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** మండలంలోనీ జమ్మవరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి క్రీడా పోటీలను ఉపాధ్యాయులు క్రీడాకారులు తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలు ఆడడం వలన మానిసిక ఉల్లాసం తో పాటు దేహదారుఢ్యం కలుగుతుందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రానిస్తే భవిష్యత్తు లో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని సూచించారు. ప్రతి క్రీడాకారులు గెలుపు ఓటములు లను సమానంగా తీసుకొని ఆటల పోటీలను పాల్గొనేవారు స్నేహభావంతో పోటీల్లో పాల్గొనాలని క్రీడాకారులు తెలిపారు. అనంతరం క్రీడాకారులతో కలిసి ఉత్సాహంగా ఉపాధ్యాయులు నాయకులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లెల అనుష రాణి ఎంపీటీసీ సభ్యులు యాదాల సుజాత మండల విద్యాశాఖ అధికారి పాల్ కెనడి పిడిలు సాంబశివరావు సింగి రాజు విద్యా కమిటీ చైర్మన్ రామారావు పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్ ఆధ్వర్యంలో వరద బాధితులకు చేయూత



**హనుమాన్ జంక్షన్,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** బుడమేరు వరదలలో సర్వస్వం కోల్పోయిన కుటుంబానికి లైన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్ ఆధ్వర్యంలో కమ్మవారి ఐక్య సేవాసమితి ఆంధ్ర ప్రదేశ్ సహకారంతో వంట సామాగ్రి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్ అధ్యక్షుడు కళ్లేపల్లి నారాయణరావు మాట్లాడుతూ పకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు లైన్స్ క్లబ్ ద్వారా బాధితులకు ఆహారం నిత్యవసర వస్తువులు, మందులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు అట్లూరి రాజశేఖర్ మాట్లాడుతూ పకృత వైపరీత్యాలు సంభవించినప్పుడు స్వచ్ఛంద సంస్థల ముందుకు వచ్చి బాధితులను ఆదుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్మవారి ఐక్య సేవా సమితి ఆంధ్ర ప్రదేశ్ వ్యవస్థాపక అధ్యక్షులు పరుచూరి రామకృష్ణ, లయన్స్ జిల్లా కార్యవర్గ సభ్యులు అక్కినేని శ్రీనివాస పణీంద్ర, ఏపీయూడబ్ల్యూజే ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు ధనియాల అప్పారావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# లోచర్ల పరమేశ్వర్ భౌతిక దేహాన్ని సందర్శించి... కుటుంబానికి ధైర్యం చెప్పిన పెడన శాసన సభ్యులు కాగిత కృష్ణా ప్రసాద్



**కృత్తివెన్ను,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** బుధవారం రాత్రి హైదరాబాద్ నుంచి మునిపేడ వస్తూ మచిలీపట్నంలో వాహన ప్రమాదంలో మృతి చెందిన లోచర్ల పరమేశ్వర్ ( 26 ) భౌతిక దేహాన్ని పెడన శాసన సభ్యులు కాగిత కృష్ణా ప్రసాద్ సందర్శించి, ఘనంగా నివాళులు అర్పించి, కుటుంబానికి ధైర్యం చెప్పారు. కాగిత కృష్ణా ప్రసాద్ వెంట టీడీపీ మండల అధ్యక్షులు ఒడుగు తులసి రావు, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య, గ్రామ టీడీపీ నాయకులు ఆదినారాయణ, గంటా రాంబాబు, దాసరి నవీన్, గంటా బాల మురళి కృష్ణ తదితరులు మృతుని కుటుంబం కు ధైర్యం చెప్పారు. ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడు పరమేశ్వర్ కృత్తివెన్ను మండల సీనియర్ జర్నలిస్ట్ కడపాల నాగ ఈశ్వర్ మేనల్లుడు కావడంతో కృత్తివెన్ను, బంటుమిల్లి మండలంలోని పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులు ప్రగాఢ సంతాపం తెలిపారు.

# 23,24 తేదీలలో ఎస్ జి ఎఫ్ మండల స్థాయి పోటీలు



**విస్సన్నపేట, సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** స్థానిక మండలం లో 23,24 తేదీలలో నరసాపు రం హైస్కూల్ నందు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి ఆటల పోటీలు జ ర గ న ు న్న ట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ పిడి రమేష్ మండల ఇన్చార్జి భాస్కర్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. అండర్14, అండర్ 17 కేటగిరీలలో ఆటల పోటీలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని తిరువూరు శాసనసభ్యులు కొలికిపూడి శ్రీనివాసరావు ప్రారంభిస్తారని తెలియజేశారు. కబాడీ వాలీబాల్ షటిల్ బ్యాట్మెంటన్ తదితర ఆటలు పోటీలకు క్రీడాకారులు సంబంధిత పాఠశాలల హెచ్ఎం ధ్రువీకరణతో దరఖాస్తు చేసుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# అసలైన సంతృప్తి అప్పుడే అన్న శ్రీ సిద్ధార్థ అధినేత




**విస్సన్నపేట,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** సమాజంలో ఒక వ్యక్తి కోట్లకు పడగెత్తిన పొందలేని సంతృప్తి బాధలలో ఉన్న కుటుంబంను ఆదుకున్నప్పుడు ఆ కుటుంబం పడే ఆనందం మనం చూసినప్పుడు మహదానందం కలుగుతుందని శ్రీ సిద్ధార్థ విద్యా సంస్థల అధినేత మేడ మోహనరావు మీడియా సమావేశంలో తెలియజేశారు. వరద బాధిత కుటుంబాలను నేరుగా కలిసి వారి ఇబ్బందికర పరిస్థితిలను నేరుగా చూసి మనసు చలించి తమ విద్య సంస్థలలోనసంస్థలలో అందరి సహాయ సహకారాలతో ఐదు లక్షల రూపాయలు నగదు రూపంలో 1,50,000 రూపాయలు ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధికి అందజేసేందుకు మరియు మూడు లక్షల 50 వేల రూపాయలతో 160 కుటుంబాలకు గృహ అవసర సామాగ్రిని ప్రత్యక్షంగా అందిస్తున్న సమయంలో బాధిత కుటుంబాల కళ్ళల్లో వాళ్ల వ్యక్తపరిచిన ఆనందాన్ని ఎంత సొమ్ము ఉన్న అలాంటి ఆనందాన్ని కొనలేమన్నారు. తమ విద్యాసంస్థలలోని విద్యార్థిని విద్యార్థులు ప్రత్యక్షంగా పాల్గొనడంతో రేపటి పౌరులుగా వారు సమాజం పట్ల కొత్త పాఠాన్ని నేర్చుకునే అవకాశం వచ్చింది అన్నారు.

# మాజీ ఎంఎల్ఎ అడుసుమిల్లి జయ ప్రకాష్ మృతి



**విజయవాడ,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** విజయవాడ మాజీ శాసన సభ్యులు అడుసుమిల్లి జయ ప్రకాష్ మృతి చెందారు. తెలుగుదేశం పార్టీకి సంబంధించి తొలితరం శాసనసభ్యునిగా 1983-1985 మధ్య కాలంలో అడుసుమిల్లి నగరానికి సేవలు అందించారు. తరువాత విజయవాడ నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా కూడా పనిచేసారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో ఉన్న జయప్రకాష్ హైదరాబాద్ ఏషియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంట్రాలజీలో లంగ్ ఇన్ఫెక్షన్ కు చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. రాత్రి పది గంటల ప్రాంతానికి విజయవాడ మొగల్ రాజపురం లోని ఆయన నివాసానికి భౌతిక కాయం చేరుకోనుండగా, శనివారం మధ్యాహ్నం విజయవాడలో అంత్యక్రియలు నిర్వహిస్తామని ఆయన కుమారుడు అడుసుమిల్లి శ్రీతిరుమలేష్ తెలిపారు. విద్యార్థి దశలోనే రాజకీయాల పట్ల ఆకర్షితులైన జయప్రకాష్ కాంగ్రెస్ లో విద్యార్థి నాయకునిగా పనిచేసారు. తరువాత నందమూరి తారక రామారావు పిలుపుతో తెలుగుదేశం పార్టీలో చేరి శాసన సభ్యునిగా గెలుపొందారు. దివంగత కాకాని వెంకటరత్నం శిష్యునిగా గుర్తింపు పొందారు. సమైక్యవాద ఉద్యమంలో ఆయన కీలకపాత్ర పోషించారు. రాష్ట్ర విభజన తర్వాత ఏ రాజకీయ పార్టీతోనూ సంబంధాలు కొనసాగించకుండా క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉంటున్న అడుసుమిల్లి జయప్రకాశ్ వివిధ దినపత్రికలకు సమకాలీన రాజకీయలపై వ్యాసాలు రాయడమే కాక, టీవీ ఇంటర్వ్యూల్లో వర్తమాన రాజకీయాలను విశ్లేషించి మంచి రాజకీయ వ్యాఖ్యాతగా గుర్తింపు పొందారు.

**పలువురి సంతాపం:** అడుసుమిల్లి జయప్రకాష్ మృతి పట్ల పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేసారు. మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయిడు జయప్రకాష్ కుమారుడు తిరుమలేష్ తో ఫోన్ లో మాట్లాడి ధైర్యం చెప్పారు. వర్తమాన రాజకీయల విశ్లేషకునిగా తనదైన పాత్ర పోషించారని ప్రస్తుతించారు. మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు హైదరాబాద్ ఏఐజి ఆసుప్రతిలో నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. మాజీ రాజ్య సభ సభ్యుడు, పద్మభూషణ్ అచార్య యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్ మాట్లాడుతూ విలువలు కలిగిన నాయకుడిని కోల్పోయామన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం వెనకడుగు వేయకుండా పనిచేసారన్నారు. మాజీ రాజ్యసభ సభ్యులు కెవిపి రామచంద్రరావు తన సంతాప సందేశంలో రాజకీయాలకు అతీతంగా విజయవాడ ప్రజలకు సేవలు అందించటంలో ముందున్నారన్నారు. విజయవాడ తూర్పు మాజీ శాసన సభ్యులు యలమంచిలి రవి సంతాపం తెలుపుతూ విజయవాడ ప్రత్యక్ష రాజకీయలలో క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. మృతి చెందే చివరి క్షణం వరకు బెజవాడ రాజకీయాలలో పరోక్షంగా తన పాత్రను పోషించారన్నారు.

# యల్.బి.ఆర్.సి.ఈ లో ఆకట్టుకున్న అంతరిక్ష మహాయాత్ర ఎగ్జిబిషన్





**మైలవరం,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఏరోస్పేస్ విభాగం అద్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన అంతరిక్ష మహాయాత్ర(స్పేస్ ఆన్ వీల్స్ ) కు సంభంధించిన ఎగ్జిబిషన్ ను చూపర్ల ను ఆకట్టుకుంది. ఈ ఎగ్జిబిషన్ ను కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి , ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు తో కలిసి ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ (ISRO) రూపొందించి అభివృద్ధిపరచిన వివిధ ప్రయోగ వాహనములు మరియు ఉపగ్రహముల నమూనాలతో కూడిన సంచార వాహనాన్ని విద్యార్థుల సందర్శనార్ధం ఎర్పాటు చేశారు. ఈ సంచార వాహనమును భారతీయ విజ్ఞాన మండలి (ఆంధ్రప్రదేశ్ విభాగం) మరియు భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ సంయుక్త అద్వర్యంలో రూపొందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.బి.రమేష్‌రెడ్డి, ఏరోస్పేస్ విభాగాదిపతి డా.పి.లొవరాజు వివిధ విభాగాధిపతు లు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, స్థానిక పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పాదయాత్రలో పాల్గొన్న ఆత్మ కమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్



**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 20 (వార్తా ప్రభ ప్రతినిధి)** సర్వేజనా సుఖినోభవంతు అందరూ బాగుండాలి అందులో మేముండాలిఅనే నినాదంతో భద్రాద్రి రాములోరి సన్నిధి నుండి త్రివేణి – కృష్ణవేణి, విద్యాసంస్థల డైరెక్టర్లు, తిరుమలకు పాదయాత్ర తో బయలుదేరారు ఈ సందర్భంగా చాతకొండ సెంటర్లో వారికి ఆత్మ కమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం రామవరం వరకు పాదయాత్రలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మధువన్ నాగేశ్వరావు తుంపిరి ప్రసాద్, శ్రీనివాస ప్రయాస్ బ్రిక్స్ ప్రొప్రైటర్ ఈదుగంటి శ్రీనివాసరావు. వెంకట రావు తదిరులు పాల్గొన్నారు

# గణనాధుల నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ




**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 20 (వార్తాప్రభ)** : గణపతి నవరాత్రుల ఉత్సవాల భాగంగా ఈరోజు కుత్బుల్లపూర్ నియోజకవర్గంలో పలు అసోసియేషన్, యువజన సంఘం సభ్యులు నిర్వహించిన మహా గణపతినీ నిమజ్జన వేడుకల్లో శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పాల్గొని గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, అసోసియేషన్, యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హామీలు ఇవ్వడమే కాదు నెరవేర్చాలి.
## - ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి,సెప్టెంబర్20 (వార్తాప్రభ):** కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్ బి ఎం.ఆర్.ఓ. కార్యాలయం వద్ద ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూకట్ పల్లి మండలం కార్పోరేటర్లు సబేహ గౌసుద్దీన్,జూపల్లి సత్యనారాయణ, శిరీష బాబురావు మరియు ఎమ్మార్వో స్వామి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం సుమారుగా 210 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మార్వో కార్యాలయంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లల పెళ్లి ఖర్చుల నిమిత్తం కేసీఆర్ దేశంలోనే ఏ రాష్ట్రంలో లేనటువంటి విదంగా తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలకొరకు ప్రవేశపెట్టిన పథకం అని, ప్రస్తుత ముఖ్యమంత్రి కల్యాణ లక్ష్మి షాదిముబారక్ తో పాటు తులం బంగారంన్ని ఇస్తామని హామీ ఇచ్చినందుకు చాల సంతోషకరమని,కానీ ఇంత వరకు కూడా ఇవ్వకపోవడం బాధాకరమని తెలిపారు, అలాగే చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఇచ్చేవిదంగా కలెక్టర్ ఎమ్మార్వో చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**ఖానాపురం ఈద్గా పనులకి 4 లక్షల నిధులు మంజూరు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి. నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన మైనార్టీ నాయకులు.**

**తొర్రూరు. సెప్టెంబర్. 20(వార్తా ప్రభ)** మండలం లోని ఖానాపురం గ్రామం లోని ఈద్గా పనులు పెండింగ్లో ఉన్నందున ఎమ్మెల్యే యశస్వినికి పాలకుర్తి నియోజకవర్గఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ని కలిసి సమస్యని ముస్లిం సోదరులు తెలుపడం తో వెంటనే స్పందించి ఈద్గా పనులు పూర్తి చేయడానికి నాలుగు లక్షలు మంజూరు చేశారు. శుక్రవారం గ్రామ ముస్లిం మైనార్టీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు శుక్రవారం పనులకు శంకుస్థాపన చేశారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మహబూబ్ పాషా. కాంగ్రెస్ నాయకులు మిత్తింటి హరీష్, రామచంద్రు బచ్చలి లచ్చయ్య సోమయ్య మల్లి బాబు ఎండి హాజరత్ ఎండి మురుషద్దీన్ అక్బర్ అబ్దుల్లా మైదిన్ ఎండి బషీర్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారం కోసం సంఘం ఏర్పాటు!!

- తోడుగా నిలవడం సభ్యుల బాధ్యత
- రిటైర్డ్ పోలీస్ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సిహెచ్.రాజమౌళి గౌడ్



**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 20 (వార్తాప్రభ ప్రతినిధి)** సమస్యల పరిష్కారం కోసం సంఘం ఏర్పాటు చేసినట్లు వివరాలను తెలియజేశారు రిటైర్డ్ పోలీస్ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సిహెచ్ రాజమౌళి గౌడ్. ఈ మేరకు శుక్రవారం సంఘం నాయకులు రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాసులను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆ సంఘం అధ్యక్షులు మీడియాతో మాట్లాడుతూ..... సంఘంలోని ప్రతి సభ్యునికి తోడుగా నిలవడం సభ్యుల బాధ్యత అని తెలిపారు. విధి నిర్వహణలో ఎంత క్రమశిక్షణతో విధులు నిర్వర్తించామో సంఘంలో సైతం అదే క్రమశిక్షణతో సమస్యలు పరిష్కరించుకొని, డిమాండ్లు సాధిస్తామని అన్నారు. సీపీని కలిసిన వారిలో సంఘం జాయింట్ సెక్రెటరీ ఎండి తహరుద్దీన్, తదితరులు ఉన్నారు.

# డివిజన్లోని ప్రతి అర్హునికి సంక్షేమ పథకాలు అందిస్తా!!

- మహాలక్ష్మిలకు వంట గ్యాస్ సబ్సిడీ పత్రాలు అందజేత
- 20వడివిజన్ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్



**పెద్దపల్లి/ రామగుండం: సెప్టెంబర్ 20 (వార్తాప్రభ ప్రతినిధి)** డివిజన్లోని ప్రతి అర్హునికి సంక్షేమ పథకాలు అందిస్తా అని ప్రజలకు హామీ ఇచ్చారు రామగుండం నగరపాలక సంస్థ 20వ డివిజన్ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్. ఈ మేరకు శుక్రవారం డివిజన్ పరిధిలోని మహాలక్ష్మిలకు (500 రూపాయలకే గ్యాస్ సిలిండర్) వంటగ్యాస్ సబ్సిడీ పత్రాలను అందజేశారు కార్పొరేటర్. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..... ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానని, వంట గ్యాస్ సబ్సిడీ పత్రాలు అందని మహిళలకు వీలైనంత త్వరగా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని వారికి సైతం సబ్సిడీ పత్రాలు అందించాలని కోరారు.

# మిలాద్ ఉన్ నబీ" సందర్భంగా అంబేద్కర్ నగర్ మసీదును సందర్శించిన కొలన్ హనుమంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 20 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అంబేద్కర్ నగర్ లో మిలాద్ ఉన్ నబీ" సందర్భంగా అంబేద్కర్ నగర్ మస్జిద్ ను శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హనుమంత్ రెడ్డి సందర్శించారు. 131 డివిజన్ మైనార్టీ కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ అజీజ్,సయ్యద్ అన్వర్ అధ్వారాయంలో ఆయనకు సన్మానం చేశారు. ఇందులో 131 డివిజన్ అధ్యక్షుడు ఇరుగు రాధా కృష్ణ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మైనార్టీ కన్వీనర్ షేక్ ఖయూం పాషా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సేవాదళ్ కాంగ్రెస్ చైర్మన్ జేసీ పాల్, మసీద్ సద్దార్ మహ్మద్ సలీమ్ సబ్, మగ్ధూమ్ సబ్, సమద్, ఘనీ పాషా,ఇర్ఫాన్,మహబూబ్ తదితరులు పాల్గోన్నారు.

# నియోజకవర్గంలో బిజెపి సభ్యత్వం ఒక యజ్ఞం లాగా నిర్వహిద్దాం

- బిజెపి నేత ఎం రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 20 (వార్తాప్రభ):** కొండాపూర్ డివిజన్ లోని అంజయ్య నగర్,సిద్దిక్ నగర్ బూత్ స్థాయిలో ప్రతి ఇంటికి వెళుతూ నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభ్యత నమోదు కార్యక్రమాన్ని ఒక మహా యజ్ఞంగా నియోజకవర్గంలో చేపట్టాలని,ప్రతి డివిజన్లలో బూత్ స్థాయి నుండి నమోదు చేపడుతూ రెండు లక్షల మందిని సభ్యులను నమోదు చేయించాలని సూచించారు, ఈ నమోదు కార్యక్రమము ద్వారా మనకు ప్రజలతో సత్సంబంధాలు పెరుగుతాయని సూచిస్తూ నమోదు కార్యక్రమంలో టోల్ ఫ్రీ నెంబర్ 8800002024 కు మిస్డ్ కాల్ ఇప్పించి తద్వారా వచ్చిన లింక్ లో వారి వివరాలను పూర్తి చేయించాలని గుర్తు చేశారు, ప్రతి బూత్ నుండి 300 మందికి పైగా సభ్యులను నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు కార్యక్రమ ఇంఛార్జి మహిపాల్ రెడ్డి, మాదాపూర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్,డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు సాగర్, అరవింద్,రవి నాయక్,ప్రసాద్ రెడ్డి,సరోజ,ఆత్మారాం,భాస్కర్ రెడ్డి,భన్సిలాల్,ప్రసాద్, అజయ్,చందు,మల్లేష్, మనీష్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులే నవ సమాజ నిర్మాతలు

- సేవా తరుణి క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్



**తొర్రూర్ సెప్టెంబర్ 20 (వార్తా ప్రభ)** సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినం ను పురస్కరించుకొని సేవాతరుణి ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ అధ్యక్షతన గురుపూజోత్సవం నిర్వహించడం జరిగింది. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన తొర్రూరు, పెద్ద వంగర, దంతాలపల్లి నెల్లికుదురు, నర్సింహులపేట మండలాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. విద్యా బోధన తో పాటు పిల్లల కోసం వివిధ రకాలుగా కృషి చేస్తున్న వినూత్నంగా ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ దంపతులను మండల ఆఫీసర్ల సలహాల మేరకు ఎంపిక చేసి 8 మంది దంపతుల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లయన్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కుందూరు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులువిద్యార్థుల భవిష్యత్తు ను తీర్చి దిద్దాలని అన్నారు . ఉపాధ్యాయులే నవ సమాజ నిర్మాతలు అన్నారు. అలాగే ఇమీడియట్ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లైన్ ఎన్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తులలో కెళ్ళ గౌరవప్రదమైన వృత్తి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ వి డి జి కె. చంద్రశేఖర్ ఆర్య , ఎస్ వి డి జి ఎన్ సుధాకర్ రెడ్డి , పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్స్ రాజేందర్ రెడ్డి, లక్ష్మీ నరసింహారావు , జిల్లా సభ్యులు , తొర్రూరు మండల ఎంఎన్ఓ బుచ్చయ్య పెద్ద వంగర మండల ఎంఎన్ఓ బుదారపు శ్రీనివాస్ లోక్లబ్ జెడ్ సి ఆర్ శ్రీదేవి ,ఎస్ డబ్ల్యూ సి కోఆర్డినేటర్ శారదా క్లబ్ కార్యదర్శి వెలిదే సురేష్ కుమార్ క్లబ్ కోశాధికారి ఎద్దు వెంకన్న,చార్టర్ ప్రెసిడెంట్ సూరం ఉపేందర్ రెడ్డి, పూర్వ అధ్యక్షులు రాయపల్లి యాకయ్య, వినోద్ రెడ్డి, ప్రోగ్రాం చైర్మన్ పి వేణుమాధవ్ రెడ్డి , ప్రోగ్రాం కో చైర్మన్ డి కిషన్ నాయక్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సి సి రోడ్, డ్రైనేజీ పనులను ప్రారంభించిన మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి.



**కీసర, నాగారం, సెప్టెంబర్,20:(వార్తా ప్రభ)** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డ్ లో 39 లక్షల రూపాయల నిధులతో నిర్మాణం చేపట్టనున్న సి సి రోడ్ మరియు డ్రైనేజ్ పనులకు నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రా రెడ్డి, స్థానిక కౌన్సిలర్ గూడూరు సరిత ఆంజనేయులు గౌడ్, తో కలిసి మేడ్చల్ ఎమ్మెల్యే మాజి మంత్రి చామకూర మల్లారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నాగారం మున్సిపాలిటీని అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మల్లేష్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

## హైదరాబాద్

# కాలనీ ప్రజలకు ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులు పూర్తి చేయండి

**–అధికారులకు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆదేశం**



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 20 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గోపనపల్లి గ్రామం లో రూ. 50 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం కాలనీ వాసులతో కలిసి పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. కాలనీలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆదేశించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ప్రతి కాలనీ,బస్తీలో ప్రజలకు మెరుగైన మౌలికవసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని,ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్ని అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నిర్ణీత సమయంలో సీసీ రోడ్డు పనులను పూర్తి చేయాలని కార్పొరేటర్ అధికారులకు ఆదేశించారు. అనంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గోపనపల్లి గ్రామం వాసులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్,సీనియర్ నాయకులు శేఖర్,సురేష్,రంగస్వామి,మురుగ,రాజు,పల్లపు చంద్రమౌళి, ప్రసాద్,శ్రీను,స్థానిక నేతలు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఏరియా హాస్పిటల్లో కలెక్టర్ ప్రత్యక్షం!!

**ఆకస్మిక తనిఖీ చేపట్టిన జిల్లా పాలన అధికారి**

**వైద్య సదుపాయాలు, సేవలు పట్ల సంతృప్తి వ్యక్తం**

**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 20 (వార్తాప్రభ ప్రతినిధి)** శుక్రవారం గోదావరిఖని సింగరేణి ఏరియా హాస్పిటల్లో కలెక్టర్ ప్రత్యక్షం అయ్యారు. ఈ



మేరకు ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ చేపట్టారు జిల్లా పాలన అధికారి కోయ శ్రీహర్ష. ఇటీవలే అదనపు చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ కలెక్టరుకు ఆసుపత్రిలోని వివిధ వార్డులు, ల్యాబ్, బ్లడ్ బ్యాంక్ లను చూపించారు. రక్షణతో కూడిన సేవలను రోగులకు అందించాలి అని కలెక్టర్ వైద్యులకు సూచించారు. ఆసుపత్రిలోని వైద్య సదుపాయాలు, సేవలు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు కలెక్టర్.

# అడ్మిషన్స్ లాస్ట్ డేట్ సెప్టెంబర్ 30!!

- అర్హులు సదవకాశాన్ని వినియోగించుకోండి
- కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ వి.రామచంద్రం



**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 20 (వార్తాప్రభ ప్రతినిధి)** కాకతీయ విశ్వవిద్యాలయం దూర విద్యా కేంద్రంలో డిగ్రీ, పీజీ కోర్సులు చేయడానికి సెప్టెంబర్ 30వ తేదీ వరకు అడ్మిషన్ సమయం కలదని ప్రకటనలో వివరాలను వెల్లడించారు ఆ కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ వి.రామచంద్రం. అర్హులు సదవకాశాన్ని వినియోగించుకోండి అని కోరారు. ఇతర వివరాల కోసం 8341385000 నంబరులో సంప్రదించాలని తెలిపారు.

# ఘనంగా మహ్మద్ ప్రవక్త జయంతి వేడుక

**హుస్నాబాద్ సెప్టెంబర్ 20 (వార్తాప్రభ ప్రతినిధి)** మహ్మద్ ప్రవక్త మిలాన్ ఉన్ నబి జయంతి వేడుకలను పట్టణంలోని జామా మసీదులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లీం మత పెద్దలు ఫాతేజా నిర వ్వాహించి దాదాపు 500ల మందికి అన్నదానం నిర్వహించారు. అనంతరం మత గురువు రాహుల్ అమీస్ మాట్లాడుతూ అందరి దేవుడు ఒక్కడేనని, మనుషులంతా ఒక్కటేనని, పుట్టుక రీత్య వంశం, ఆస్థి దృష్యంగానే వర్గాలు ఏర్పడ్డాయన్నారు. అనంతరం ప్రవక్త చేసిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు భాషుమియా, ప్రధాన కఆర్యదర్శి ఎండి హస్సన్,ఎండి అయూబ్, ఫసియొద్దీన్, దస్తగిరి, షబీర్, ముంతాజ్, అశ్రఫ్, మహీర్, సోహెల్, అక్బర్, అబ్జల్, సయ్యద్పాషా, అఫ్సర్. రఫీ, ఇంతియాజ్తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## కొత్త ఊపిరి పోసిన టీడీపీ కూటమి వంద రోజుల పాలన

ఏపీకి భరోసా లేకుండా లేని నాడు, ఏపీ అన్ని విధాలుగా నష్టపోతున్న నేపథ్యంలో అసలు ఆశలు అన్నవి ఆవిరి అయిన వేళ ఏపీలో కొత్త ప్రభుత్వం అధికారం చేపట్టింది. మూడు పార్టీలు కలసి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఏపీలో ఇదే తొలిసారి. ఎంతో అనుభవం కలిగిన చంద్రబాబు అలాగే ప్రజల కోసం తపన పడే పవన్ కళ్యాణ్, కేంద్రంలో రెండు టెర్మ్ములు సక్సెస్ ఫుల్ గా అధికారాన్ని అందుకుని ప్రజలకు మేలైన పాలన సాగించిన బీజేపీ కలసి ఏపీలో కూటమి ప్రభుత్వాన్ని స్థాపించాయి. జూన్ 12న ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణం చేశారు. ఉప ముఖ్యమంత్రిగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బాధ్యతలు స్వీకరించారు. అలా కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయి సరిగ్గా సెప్టెంబర్ 20తో వంద రోజులను పూర్తి చేసుకుంది. ఈ వంద రోజులలో ప్రభుత్వం ఏమి చేసింది అన్నది అంతటా చర్చించాల్సిన విషయమే. నిజానికి ఒక ప్రభుత్వానికి వంద రోజులు అన్నది చాలా చిన్నది. అయినా సరే ఈ వంద రోజులలో చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజలలో కొత్త భరోసా కల్పించింది. ఏపీని గాడిన పెట్టేందుకు అన్ని రకాలైన చర్యలు తీసుకుంది. మొదటి రోజు నుంచే ఏపీకి రాజధాని ఆవశ్యకతను గుర్తించి అమరావతిని మళ్లీ పూర్వపు దారిలో నడిచేలా చర్యలకు ఉపక్రమించింది. అమరావతిలో ఎన్నో నిర్మాణాలు మొదలెట్టిన గత ప్రభుత్వం దిగిపోగానే వైసీపీ వచ్చి వాటిని అలా వదిలేసింది. అయితే తిరిగి టీడీపీ కూటమి ప్రభుత్వం రాగానే పాత నిర్మాణాలను పరిశీలించి వాటిని ఎక్కడ నుంచి నిర్మాణం పనులు ప్రారంభించవచ్చు అన్నది నిపుణులతో చర్చించి ఒక గాడిన పెట్టే కార్యక్రమం ఆరంభించింది. అంతే కాదు అమరావతి రాజధాని అంటే దాని చుట్టూ తుప్పలతో అడవిని తలపించేలా ఉన్న వాటిని అన్నీ తొలగించేలా పెద్ద ఎత్తున జంగిల్ క్లియరెన్స్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దాని కోసం 37 కోట్ల రూపాయలను ఖర్చు చేయడం ద్వారా అమరావతికి కొత్త రూపు ఇవ్వడానికి ప్రయత్నాలు స్టార్ట్ చేసింది. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం వద్ద ఉన్న పలుకుబడితో అమరావతి రాజధాని నిర్మాణానికి అవసరం అయిన నిధులను పోగు చేసే పనిలో కూడా కూటమి ప్రభుత్వం విజయవంతం అయింది. కేంద్రం పూచీకత్తు మీద ప్రపంచ బ్యాంక్ ఏకంగా పదిహేను వేల కోట్ల రూపాయలు తీసుకుని రావడం అంటే అది గ్రేట్ అనే చెప్పాలి. దాంతో పాటు అమరావతిలో పెట్టుబడుల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు తన పలుకుబడిని ఉపయోగిస్తున్నారు. గతంలో అమరావతిలో భూములు కేటాయించిన వారిని పిలిచి వారితో సంప్రదింపులు చేయడం ద్వారా వారి పనులు ప్రారంభించడానికి కూడా ప్రభుత్వం తరపున సహకారం అందిస్తున్నారు. అలాగే ఎన్నారైలను కూడా పిలిచి మరీ వారి ద్వారా కూడా అమరావతిలో పెట్టుబడులు పెట్టించాలని మాస్టర్ ప్లాన్ వేస్తున్నారు. అమరావతిలో విద్యా సంస్థలు ఇతర కార్యకలాపాలు మొదలైతే కచ్చితంగా అక్కడా యాక్టివిటీ స్టార్ట్ అవుతుందని దాని ఫలితంగా అమరావతి రూపూ షేపూ మారిపోతాయని బాబు భావిస్తున్నారు. మరో వైపు అమరావతి రాజధాని విషయంలో ప్రభుత్వం సరికొత్త ఆలోచనలు కూడా చేస్తోంది. గతంలోలా కాకుండా గుంటూరు, విజయవాడలను కలుపుకుని జంట నగరాల మాదిరిగా తీర్చిదిద్దేందుకు కూడా ప్రణాళికలు రూపొందిస్తోంది. ఇక అమరావతి నుంచి భారీ రైల్వే లైన్లు వేసేలా కేంద్రం నుంచి సహకరం కూడా అందుకుంది. అదే విధంగా ఆరు లైన్ల రోడ్లను కూడా నిర్మించడం ద్వారా అమరావతిని ఏపీలోని అన్ని ప్రాంతాలకు దగ్గర చేసేలా కనెక్టివిటీ ఉండేలా కూడా ప్రయత్నం చేస్తోంది. దీంతో గత పదేళ్ళుగా రాజధాని లేదు అని మానసికంగా ఎంతో అవేదన చెందుతూ ఇతర రాష్ట్రాల వారితో ర్యాగింగ్ కి గురి అయిన ఏపీ ప్రజానీకానికి కేవలం వంద రోజుల వ్యవధిలోనే కూటమి ప్రభుత్వం రాజధాని పేరిట ఒక రాజసం కల్పించింది అని చెప్పాలి. అలాగే పోలవరం ప్రాజెక్ట్. ఇది ఎనిమిది దశాబ్దాల చరిత్ర కలిగిన ప్రాజెక్ట్. దీని విషయంలో 2014 నుంచి 2019 దాకా టీడీపీ ప్రభుత్వం చాలానే వర్క్ చేసి పెట్టింది. అయితే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మాత్రం బాగా స్లో డౌన్ అయింది. దాంతో ఎపుడో పూర్తి కావాల్సిన పోలవరం కూడా పడకేసింది. టీడీపీ కూటమి ప్రభుత్వం తన ప్రాధాన్యతలుగా పోలవరం ని కూడా పెట్టుకుంది. అందుకే ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే కేంద్రం వద్దకు వెళ్ళి పెండింగులో ఉన్న 12 వేల కోట్ల రూపాయలను విడుదల చేయించుకుంది. దాంతో పోలవరం పనులకు ఇపుడు ఆటంకాలు లేకుండా పోయాయి. నవంబర్ నుంచి పోలవరం పనులు శరవేగంగా ప్రారంభించేందుకు అన్ని రకాలైన ప్రయత్నాలను కేవలం వంద రోజుల వ్యవధిలోనే కూటమి ప్రభుత్వం చేయడం మరో ప్లస్ పాయింట్. ఇక నిరుద్యోగా యువత కోసం మెగా డీఎస్సీని 16 వేలకు పైగా టీచర్ పోస్టులతో భర్తీ చేయడానికి చంద్రబాబు సీఎం గా చేసిన మొదటి అయిదు సంతకాలలో ఒకటిగా పెట్టడం నిజంగా మరో విజయంగా చూస్తున్నారు. అంతే కాదు చంద్రబాబు సామాజిక పెన్షన్లు కూడా భారీగా పెంచారు. మూడు వేల రూపాయలను ఒక్క సారిగా నాలుగు వేలకు చేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. దివ్యాంగుల పెన్షన్ కూడా రెట్టింపు చేసారు. ఈ విధంగా అరవై ఆరు లక్షలకు పైగా పెన్షన్ లబ్దిదారుల కళ్ళలో వెలుగు నింపారు. మరో వైపు చూస్తే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా రైతులు తమ భూములు ఎక్కడ పోతాయో అని నానా బాధలు పడుతూ అవేదన చెందారు. కూటమి ప్రభుత్వం అధికారంలోని వస్తూనే ఆ యాక్ట్ ని తొలగించింది. దాంతో రైతులు అంతా పూర్తి భరోసాను పొందారు. అదే విధంగా అన్నా క్యాంటీన్లను టీడీపీ కూటమి ప్రారంభించడం మరో శుభ పరిణామం. దీని వల్ల పేదల ఆకలి పూర్తిగా తీరుతోంది. ఇది దేశంలోనే అద్భుత పథకంగా మారింది. ఒక వైపు కేంద్ర ప్రభుత్వంతో సామరస్యంగా ఉంటూ ఏపీకి తేవాల్సిన నిధులను తెచ్చుకుంటూ మరో వైపు ఏపీని అభివృద్ధి చేసే విషయంలో చిత్తశుద్ధితో పనిచేస్తూ తొలి అడుగులే బలంగా వేస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ముఖ్యంగా గతంలో ప్రజలలో ఉన్న అభద్రతా భావం ఇపుడు లేదు. అంతే కాదు భవిష్యత్తు మీద ఒక గట్టి నమ్మకం ఏర్పడింది. ఏపీ సేఫ్ హ్యాండ్స్ లో ఉంది అని ప్రతీ ఒక్కరూ భావిస్తున్నారు. ఏపీ సమీప భవిష్యత్తులో బాగా పుంజుకుని అభివృద్ధిలో దేశంలో మిగిలిన రాష్ట్రాలతో పోటీ పడుతుంది అన్న నమ్మకాన్ని చంద్రబాబు ఇవ్వగలిగారు. మొత్తానికి వంద రోజుల పాలనలో ఎన్నో సవాళ్ళు ఎదురైనా కూడా చంద్రబాబు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగారు. దానికి తాజా ఉదాహరణ బెజవాడను ముంచెత్తిన భారీ వరదలు. అటువంటి సమయంలో కూడా మొక్కవోని ధైర్యంతో ముఖ్యమంత్రి పది రోజుల పాటు శ్రమించి ప్రజలకు తగిన సహాయం అందించగలిగారు. దాంతో వంద రోజుల పాలన ఏపీకి మేలు మలుపుగా ఉందని అంతా భావిస్తునారు.

## మంత్రి పార్థసారథి నేడు ఆగిరిపల్లి లో పర్యటన



**ఆగిరిపల్లి, సెప్టెంబర్ 20 (వార్తా ప్రభ)** గృహ నిర్మాణం మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి నేడు ఆగిరిపల్లి మండలంలోని ఈదర, కొత్త ఈదర గ్రామాలలో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేయనున్నారు. స్థానిక విజయ కన్వెన్షన్ సెంటర్లో సాయంత్రం భారీ బహిరంగ సభను తెలుగుదేశం పార్టీ నాయకులు ఏర్పాటు చేశారు. జరుగుతుందన్నారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా తెలుగుదేశం పార్టీ నాయకులు కోరారు.

## సుజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పశ్చిమ నియోజకవర్గం లోని పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచిత వైద్యం అందించాలనే ఉద్దేశంతో సుజన ఫౌండేషన్, మరియు షేర్ ఇండియా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గడచిన ఆగస్టు నెలలో పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి) ప్రారంభించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నడపబడుతుంది. ఇప్పటి వరకు వందలాదిమంది ఈ ఉచిత వైద్య సేవలు పొందారు. ఇటీవల సంభవించిన వరదల కారణంగా వాయిదా పడిన వైద్య శిబిరం పశ్చిమ ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. సెప్టెంబర్ 29 వరకు భవానిపురం లోని ఎన్డీఏ కార్యాలయంలో వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఈ శిబిరంలో మహిళల కోసం గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, థైరాయిడ్, టిబి, చెవి, ముక్కు, గుండె సంబంధిత వ్యాధులకు చికిత్సలు నిర్వహిస్తూ అవసరమైన వారికి మందులను అందజేస్తున్నారు. ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ సి ఎల్ వెంకట్రావు, ఇ ఎన్ టి డాక్టర్ బాల కోటేశ్వరరావు, డాక్టర్ సురేష్ , గైనకాలజీ నిపుణులు డాక్టర్ రత్నప్రభ ఉచిత వైద్య శిబిరంలో తమ సేవలను అందిస్తున్నారు. ఇప్పటివరకు 1,354 మందికి ఆరోగ్యపరీక్ష నిర్వహించి ఉచితంగా మందులను అందజేశామని శాసనసభ్యులు సుజనా చౌదరి తమ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాల మేరకు ప్రతి కుటుంబానికి వైద్యం అందించాలనే లక్ష్యంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని హెల్త్ క్యాంప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బొమ్మ కంటి వెంకటరమణ తెలిపారు. సెప్టెంబర్ 29 వరకు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తామని పశ్చిమ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సుజనా ఫౌండేషన్ కోఆర్డినేటర్ వీరమాచనేని కిరణ్ తెలిపారు. సుజనా ఫౌండేషన్ సిబ్బంది చింతా సృజన్, బాబి, మంతెన తరుణ్, వైద్య శిబిరంలో తమ సేవలను అందిస్తున్నారు.

## దసరా ఉత్సవాల్లో ట్రాఫిక్ నియంత్రణ కోసం ట్రాఫిక్ పోలీసుల ముందస్తు వ్యూహం

■ ట్రాఫిక్ పోలీసు అధికారుల క్షేత్ర స్థాయిలో పరిశీలన




**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వచ్చే నెలలో జరుగనున్న దసరా నవరాత్రులు సందర్భంగా వెస్ట్ జోన్ ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం ముందస్తు జాగ్రత్త చర్యలకు సిద్ధమయ్యారు. ఎన్టీఆర్ డిస్టిక్ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు ఉత్తర్వుల మేరకు, ట్రాఫిక్ డిసిపి కృష్ణమూర్తి పర్యవేక్షణలో ఏ డి సి పి ప్రసన్నకుమార్ వన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పార్కింగ్ ప్రదేశాలను, మరియు ప్రధాన కూడలి లను పరిశీలించి తగిన సూచనలను చేశారు. ఎక్కడెక్కడ ట్రాఫిక్ సమస్యలకు అవకాశం ఉంటుందో క్షేత్ర స్థాయిలో స్వయంగా పర్యటించి సమస్యాత్మక ప్రాంతాల్లో ఎలాంటి చర్యలు తీసుకోవాలో వ్యూహ రచన చేస్తున్నారు. సదరు ప్రదేశాలలో తీసుకోవలసిన జాగ్రత్తలను ఏ డి సి పి తమ సిబ్బందికి వివరించారు. ముఖ్యంగా రాష్ట్ర వ్యాప్తంగా తరలి వచ్చే అమ్మవారి భక్తులకు ఎలాంటి అచౌకర్యం కలుగకుండా,ట్రాఫిక్ జామ్ రహిత చర్యలకు ట్రాఫిక్ పోలీసులు సిద్ధమవుతున్నారు. అందుకే వన్ ట్రాఫిక్ సెక్టర్ సిఐ ఉమామహేశ్వరరావు , సెక్టర్ టు భవానిపురం సెక్టార్ సిఐ సురేష్ లు వారి వారి పరిధిలో సమస్యాత్మక ప్రాంతాల్లో ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఏ డి సి పి తగిన సూచనలు చేశారు.

## ‘రెడ్డిగూడెం లో ఇది మంచి ప్రభుత్వం’కార్యక్రమం

◆ వంద రోజుల పాలనలో సాధించిన విజయాలపై ప్రజల్లోకి వెల్లిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు
◆ రెడ్డిగూడెంలో ‘ఇది మంచి ప్రభుత్వం’ కరపత్రాలు పంపిణీతో పాటు, స్టిక్కర్లను అతికించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు ◆ ప్రజలతో ముఖాముఖి, ఫిర్యాదుల స్వీకరణ.



**రెడ్డిగూడెంసెప్టెంబర్ 20 (వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్డీఏ మహాకూటమి పాలనకు వంద రోజులు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ‘ఇది మంచి ప్రభుత్వం’ పేరిట కొత్త కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమం వారం రోజుల పాటు ఈ నెల 26వ తేదీ వరకు జరుగనుంది .ఈ కార్యక్రమంలో భాగంగా మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు శుక్రవారం రెడ్డిగూడెంలో పర్యటించారు. ఈ వంద రోజుల్లో ప్రభుత్వం సాధించిన విజయాలు, సీఎం చంద్రబాబు ప్రజల కోసం కష్టపడుతున్న వైనం, తీసుకున్న ప్రజాహిత నిర్ణయాల గురించి ప్రజలకు వివరించారు. రెడ్డిగూడెం ప్రధాన సెంటర్లో పలు దుకాణాలకు, ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి ఎన్డీఏ మహాకూటమి ప్రభుత్వ పాలన గురించి వివరించారు. ముందుగా గ్రామంలో ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజల సమస్యలను అప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తగు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అనంతరం ‘ఇది మంచి ప్రభుత్వం’ అనే కరపత్రాలను, ఇంటింటికీ పంపిణీ చేసి స్టిక్కర్లను అతికించారు. ముందుగా రెడ్డిగూడెం గ్రామంలో ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కి ఘన స్వాగతం లభించింది. మహిళలు హారతులు ఇచ్చి ఆయన్ని ఘనంగా స్వాగతించారు. పలువురు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో ఎన్డీఏ మహాకూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఇరిగినేనికి ఘనంగా నివాళులర్పించిన దారపనేని



**కనిగిరి సెప్టెంబర్ 20 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం కనిగిరి మాజీ శాసనసభ్యులు కీర్తిశేషులు స్వర్గీయ ఇరిగినేని తిరుపతి నాయుడు 86వ జయంతి సందర్భంగా కనిగిరి మాజీ ఏఎంసీ ఛైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ఇరిగినేని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజకీయాల్లో మాట తప్పని, మడమతిప్పని మహానేతగా, అనునిత్యం ప్రజలతో, ప్రజల మధ్యనే రాజకీయ ప్రస్థానం కొనసాగించారని, మచ్చలేని రాజకీయ నాయకుడిగా, కనిగిరి ప్రజల గుండెచప్పుడు ఇరిగినేని తిరుపతి నాయుడు అని, ఇరిగినేని సేవలు చిరస్మరణీయమని దారపనిని చంద్రశేఖర్ పేర్కొన్నారు. తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాల కొండయ్య అండ్ బ్రదర్స్, నూతంగి నారాయణ అండ్ బ్రదర్స్, గుర్రం రామ సుబ్బారావు, చెనికల నాగేశ్వరరావు, మానం మల్లికార్జునరావు పెద్దాయనకు ఘనంగా నివాళులర్పించారు.

## నూకలమర్రిలో ఎస్జిఎఫ్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలు

**వేములవాడ, సెప్టెంబర్ 20 (వార్తా ప్రభ)** వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా ఎస్జిఎఫ్ ఆధ్వర్యంలో బాల బాలికలకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మండలంలోని ఏడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించారు. శుక్రవారం క్రీడా పోటీలు ముగింపు సందర్భంగా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల దాతగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత సంఘ స్వామి యాదవ్ వ్యవహరించారు. ఆటల్లో గెలుపొందిన విజేతలకు వారి చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బాల్యంలో విద్యార్థులకు క్రీడా పోటీలు అనేవి మానసిక ఉల్లాసం తో పాటు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని సూచించారు. ప్రతి ఒక్కరు క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించి శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూర సదానందం, గారు మాట్లాడుతూ జిల్లాస్థాయిలో విద్యార్థులు ఉత్తమప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో రాణించాలని క్రీడాకారులను కోరారు జాతీయ కబడ్డీ క్రీడాకారులు బొడ్డు రాములు,వకలబరణం శ్రీనివాస్, మండల ఎస్ జి ఎఫ్ కన్వీనర్ రమేష్, కో కన్వీనర్ జ్యోతి, వ్యాయామ ఉపాధ్యాయులు హమీద్, రవీందర్ రావు, నాంపల్లి శ్రీనివాస్, అక్కనపల్లి దేవయ్య, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు గ్గ్రామస్తులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఉగ్ర ఆదేశాలతో, టిడిపి శ్రేణుల చొరవతో ప్రారంభమైన కాలువ మరమ్మత్తు పనులు



**కనిగిరి సెప్టెంబర్ 20 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణం సీఎస్ పురం రోడ్డు లోని శ్రీ శ్రీ హజరత్ మహబూబ్ సుభాని దర్గా వద్ద అధ్వాన్న స్థితిలో ఉన్న కాలువ నిర్మాణం పనులు ఎమ్మెల్యే ఉగ్ర ఆదేశాలతో ప్రారంభమైనవి. కాలువ అద్వాన్న స్థితిలో ఉన్నదని టిడిపి శ్రేణులు ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా ఆగమేఘాల మీద పామూరు పంచాయతీ కార్యదర్శి బ్రహ్మ రెడ్డికి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి కాలువ మరమ్మత్తు పనులు తక్షణమే ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం టిడిపి శ్రేణులు ఫోర్ మెన్ కమిటీ సభ్యులు షేక్ గౌస్ బాషా, పంచాయితీ మాజీ వార్డు సభ్యులు షేక్ సింగనపల్లి హాజీ మస్తాన్, సయ్యద్ అమీర్ బాబు, ప్రకాశం జిల్లా ముస్లిం మైనారిటీ చైర్మన్ షేక్ హాజీ గౌస్ , షేక్ చిన్న హాజీ మలన్ (అష్రఫ్ రైస్ ట్రేడర్స్ )బూత్ ఇన్చార్జులు షేక్ ఫత్తు మస్తాన్, మొబీనా మౌలాలి, ఆర్ ఆర్ రఫీ, మాచర్ల రహిమాన్ కాలువ మరమ్మతు పనులను పర్యవేక్షించారు.

## సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు



**అనుమసముద్రంపేట సెప్టెంబర్ 20 (వార్తాప్రభ)** శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంచి పరమేశ్వర రెడ్డి రెండవ మనవరాలు నవికా రెడ్డి మొదటి పుట్టినరోజు వేడుకలు ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన నిత్యాన్నదాన భవనంలో ట్రస్టు సభ్యులు అంగరంగ వైభవంగా పుట్టిన రోజు వేడుకలను జరుపుకున్నారు. పుట్టినరోజు సందర్భంగా నిత్యాన్న దాత కంచి పరమేశ్వర రెడ్డి సుదూర ప్రాంతాల నుంచి హాస్పిటల్ కు వచ్చే పేషెంట్స్ కు వారి యొక్క అటెండర్స్ హాస్పిటల్ సిబ్బంది మరియు అన్నదాన కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి వారి యొక్క మనవరాలి పుట్టినరోజు సందర్భంగా ఎన్నో రకాల రుచికరమైన వంటకాలను ఏర్పాటు చేసి విచ్చేసిన ప్రతి ఒక్కరికి వడ్డించడం జరిగింది. అన్నదాన కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరు నవికా రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దీవించారు.



## మాముడూరులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం




**చేజర్ల సెప్టెంబర్ 20 (వార్తాప్రభ)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నూతన ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వము చేపట్టిన కార్యక్రమాలను సెప్టెంబర్ 20 వ తేదీ నుండి 26వ తేదీ వరకు సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి వివరించడం జరుగుతుంది. ఈ ఏడు రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చేజర్ల మండలములోని మాముదూరు గ్రామ సచివాలయం నందు సమావేశము నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి మెట్టుకూరు ధనుంజయ రెడ్డి మరియు చేజర్ల మండల ప్రజా ప్రతినిధులు అధికారులు సచివాలయ సిబ్బంది హాజరు కావడం జరిగినది. ప్రజా ప్రతినిధులు అధికారులు ఈ 100 రోజుల నందు ప్రభుత్వము చేపట్టిన సంక్షేమ ఫలాల గురించి ప్రజలకు వివరించుట జరిగినది. ఈ కార్యక్రమంలో చేజర్ల మండల భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కిసాన్ మార్చ కార్యవర్గ సభ్యులు కుంకు బాలయ్య నాయుడు తెలుగుదేశం పార్టీ చేయాల మండల అధ్యక్షులు రావి లక్ష్మీనరసారెడ్డి జనసేన మండల అధ్యక్షులు అనిల్ కుమార్ తెలుగుదేశం కార్యకర్తలు బిజెపి జనసేన కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## పశ్చిమ నియోజకవర్గంలో వేడుకలా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 42 వ,డివిజనులో శుక్రవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ఓ వేడుకలా జరిగింది. ఈ కార్యక్రమంలోకార్పొరేషన్ అధికారులు 42 వ డివిజన్ ఇంచార్జి హెలెన్ తో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజలకు కరపత్రాలు, స్టిక్కర్స్ అంటించారు, మాజీ కార్పొరేటర్ రామయ్య మాట్లాడుతూ ఈ వంద రోజులలో మన ఎన్డీయే ప్రభుత్వం చేసిన సంక్షేమ కార్యక్రమాలు గురించి, మొదట ఐదు సంతకాలు పెట్టిన పథకాలు నామలపరిచే విధానం, మొన్నటి బుడమేరు నీట మునిగిన ఇళ్లకు ప్రజలకు ప్రభుత్వం చేసిన సేవలు, అదేవిధంగా పెన్షన్ నుంచి ఇంటి వద్దనే మొదటి రోజునే అందే విధంగా ఇచ్చిన విధానం ఇలాగా ప్రతి పథకాన్ని మీ ముందుకి నారా చంద్రబాబునాయుడు అందిస్తారు అని తెలిపారు, ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు నెలకుర్తి వెంకటరావు, సీతా చంద్రశేఖర్, మొవ్వ విజయ, నజీబ్ , అలి, పవన్ కోనపురెడ్డి నాగభూషణం, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# "కౌండిన్య ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో బ్యాంకు ఉద్యోగాల శిక్షణా తరగతులు "

◆ చైర్మన్ ,డాక్టర్ ఇ.వి. నారాయణ వెల్లడి

**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కౌండిన్య ఐఏఎస్ అకాడమీ నిరుద్యోగులకు చేయూతనివ్వాలనే లక్ష్యంతో బ్యాంకు ఉద్యోగాలకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్టు కౌండిన్య ఐ ఎ ఎస్ అకాడమీ వ్యవస్థాపకులు, చైర్మన్ ,డాక్టర్ ఇ.వి.నారాయణ శుక్ర వారంఒక ప్రకటనలో తెలిపారు. మొదటి బ్యాచ్ శిక్షణ విజయవంతంగా ముసిందని,21వ తేదీ శని వారం 9 గంటలకు పెదకాకాని మండలం ,వెనిగండ్ల గ్రామ శివారులోని కౌండిన్యపురంలో బ్యాంకు ఉద్యోగాల రెండవ బ్యాచ్ శిక్షణా తరగతులు ప్రారంభమవుతాయన్నారు .ఈ శిక్షణా తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, జన చైతన్య వేదిక ,రాష్ట్ర అధ్యక్షులు వి .లక్ష్మణ రెడ్డి తదితరులు పాల్గొంటారన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల ప్రవేశ పరీక్షలలో అత్యంత అనుభవం గల, నిపుణులైన అధ్యాపకులతో, ఆర్థిక భారం మోయలేని, నిరుద్యోగ యువతకు, కేవలం ఫ్యాకల్టీకి, ఇతర నిర్వహణ ఖర్చులకు మాత్రమే సరిపడే..,అతి తక్కువ ఫీజులతో ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. సాధించాలనే పట్టుదలగలిగి, క్రమశిక్షణతో కష్టపడే యువతి, యువకులు కౌండిన్య ఐఏఎస్ అకాడమీ అందిస్తున్న ఈ సదుపాయాలను వినియోగించుకోవాలని డాక్టర్ ఇ.వి .నారాయణ ఆ ప్రకటనలో కోరారు . మరిన్ని వివరాలకు 9966112933 నెంబర్ లో గాని, www.kaundinyatrust.org నీ సందర్శించవచ్చున్నారు.

# ఫుడ్ ఎగ్జిబిషన్ స్టాల్స్ ను పరిశీలించిన ఐసిడిఎస్ పిడి !!!



**మచిలీపట్నం సెప్టెంబర్ 20 (వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం పౌష్టికాహారమాసొత్సవాల్లో భాగంగా తాళ్లపాలెం సెక్టార్ పరిధిలోని పోతేపల్లి గ్రామంలో శుక్రవారం గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించారు.సమగ్ర శిశు అభివృద్ధి పథకం (ఐసీ డిఎస్) ప్రాజెక్టు డైరెక్టర్ సువర్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆర్థిక పరిపుష్టి సాధిస్తుందని అన్నారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఫుడ్ ఎగ్జిబిషన్ స్టాల్స్ ను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ గ్లోరీ సూపర్వైజర్లు లక్ష్మి కృష్ణకుమారి విజయ కుమారి పోతేపల్లి సెక్టార్ పరిధిలోని అంగన్వాడి కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# 3700 కేజీల రేషన్ బియ్యం పట్టివేత



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 20(వార్తా ప్రభ ప్రతినిధి):-**మండలంలోని మూలపాడు గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని రెవిన్యూ సిబ్బంది శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు.సుమారు 3700 కేజీలు ఉండవచ్చని అధికారులు తెలిపారు. రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ చేశారని తెలియడంతో ఆకస్మిక దాడి నిర్వహించి నిలో చేసిన బియ్యాన్ని పట్టుకున్నారు రెవిన్యూ అధికారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని మూలపాడులోని 49వ నెంబర్ రేషన్ షాపుకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పౌరసరఫరాల శాఖ డిటి రామకృష్ణ, ఆర్ ఐ గోపి దాడుల్లో పాల్గొన్నారు.

## తుంగభద్ర జలాశయానికి స్థిరంగా కొనసాగుతున్న ఇన్ఫ్లో

**హాలహర్వి, సెప్టెంబర్ 20(వార్తా ప్రభ ప్రతినిధి):-**ఆంధ్రా, కర్ణాటక రాష్ట్రాలకు తాగు, సాగు నీరు అందించే జీవనాడి తుంగభద్ర జలాశయానికి వరద ప్రవాహం స్థిరంగా కొనసాగుతుందని టీబీ డ్యాం బోర్డు అధికారులు తెలిపారు. ఎగువన వర్షాలు వస్తుండటంతో జలాశయానికి శుక్రవారం 10,732 క్యూసెక్కుల నీరు వచ్చి చేరిందని వెల్లడించారు. ప్రస్తుతం జలాశయంలో 1632.00 అడుగులకుగాను 101.773 టీఎంసీల నీటి నిల్వ ఉందని పేర్కొన్నారు. జలాశయం నుంచి వివిధ కాల్వలకు, నదికి కలిపి 10,132 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

**మహారాజశ్రీ గౌరవనీయులైన**
**2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి**
**కోర్టు : విజయవాడ**
**ఓ.యస్. నెం. 358/2016**

బిట్వీన్ :
1. మందా నాగేశ్వరరావు
2. మందా కోటమ్మ అలియాస్ సుందరమ్మ ... వాదులు

మరియు

(1) గునుపూడి శేషగిరిరావు (డైడ్)
(2) స్వదేశ సువార్త సంఘముల సహవాసం, రిప్రజెంటెడ్ బై పి.ఎన్.పి. మాత్యూ హెన్రీ
(3) గునుపూడి సురేష్ ... ప్రతివాదులు

టు

**ప్రతివాది నెం. 3 :**
**గునుపూడి సురేష్, S/o. లేటు శేషగిరిరావు, డోర్ నెం. 11-25-188, మెయిన్‌రోడ్డు, వన్‌టౌన్, రథం దగ్గర, విజయవాడ-1, ఎన్.టి.ఆర్. జిల్లా - 520001.**

పై నెంబరు దావా/పిటిషన్ నందు 3వ రెస్పాండెంట్/ప్రతివాది నోటీస్ నిమిత్తము ది. 25.09.2024వ తేదీకి వాయిదా వేసి యున్నారు. సదరు పై తేదీన 3వ ప్రతివాది/ రెస్పాండెంట్ గాని, వకీలు ద్వారా గాని హాజరై తమ ఆక్షేపణలను తెలుపుకోగలరు. ఆక్షేపణలు ఉన్న యెడల పైన తెల్పిన కోర్టు వారి ఎదుట ఉదయం గం. 10-30 లకు హాజరై తెలుపగలరు. లేని యెడల మీ వరోక్షముగా తీర్మానించబడునని యిందుమూలముగా తెలియపర్చడమైనది.

**వాయిదా తేది : 25.09.2024**

ఇట్లు
**జె.వి.ఎన్. మణీంద్ర**
న్యాయవాది
విజయవాడ. సెల్ నెం. **9676351255**
**20-09-2024**

# పుట్టినరోజు పురస్కరించుకుని ఉచిత అన్నదానం!!!

**మచిలీపట్నం సెప్టెంబర్ 20 (వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం ప్రముఖ కథ, నవల రచయిత పాత్రికేయులు నంద రామారావు కుమారుడు నందం శ్రీనివాస్ (దూరదర్శన్ చీఫ్ కెమెరామాన్) శుక్రవారం పుట్టినరోజు ను పురస్కరించుకొని 500 మందికి అన్నదానం చేశారు. అలానే కలకత్తా నగరంలో మాయాపూర్ ఇస్కాన్ సంస్థలో 100 మందికి భోజనం ఏర్పాట్లు ఆన్లైన్లో వితరణ చేశారు. ఈ సందర్భంగా మచిలీపట్నం మూడు స్తంభాల సెంటర్లో ఉన్న అన్న క్యాంటీన్ లో 300 మందికి ఉచిత భోజనం ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా బంధువులు స్నేహితులు పాత్రికేయులు శ్రీనివాసుకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.



# తిరుపతి లడ్డును అపవిత్రం చేయటం దుర్మార్గమైన చర్య.

◆ ఎన్టీఆర్ జిల్లా బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ కే శివశర్మ



**విజయవాడ సెప్టెంబర్ 20 (వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని) కార్యాలయంలో ఎన్టీఆర్ జిల్లా బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ కె శివశర్మ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శివ శర్మ మాట్లాడుతూ తిరుపతి వెంకటేశ్వర స్వామి వారి లడ్డు ప్రసాదం అంటే భక్తులు ఎంతో పవిత్రంగా భావిస్తారని అటువంటి ఎంతో పవిత్రమైన లడ్డు ప్రసాదాన్ని చేప నూనె పంది కొవ్వు కలిపిన నెయ్యి వాడి దుర్మార్గానికి పాల్పడ్డారన్నారని గత వైసీపీ ప్రభుత్వం తీరుపై నిప్పులు చెరిగారు. కమిషన్ల కోసం కక్కుర్తి పడిన నాసిరకం ముడి సరుకులతో జంతువుల వ్యర్థాల నుంచి తీసినటువంటి కొవ్వుతో కల్తీ చేసిన నేయ్యితో ప్రసాదాలు తయారు చేశారన్నారు. తిరుమలలో భక్తులకు చేసే అన్నదానంలో కూడా నాసిరకం పదార్థాలు వాడి వైసిపి నాయకులు తిరుమలకు ఎంతో అప్రతిష్ట తీసుకొచ్చారన్నారు. గత ప్రభుత్వంలో వైసిపి నాయకులు తిరుమలలో ఎన్నో అపవిత్రమైన పనులు చేసి భక్తులను దారుణంగా మోసం చేసి తిరుమల ప్రతిష్ట నీ దెబ్బతీశారన్నారని శర్మ దుయ్యబట్టారు. జగన్ రెడ్డి రాష్ట్రానికి పట్టిన చీడ పురుగు అని గత 5 సంవత్సరాల ప్రభుత్వ పాలన ప్రజలకు పీడ కల అని విమర్శించారు. గతంలో చైర్మన్ గా చేసిన వైవి సుబ్బారెడ్డి ఇవాళ ముఖ్యమంత్రి చంద్రబాబు ని విమర్శించటం సిగ్గు చేటన్నారు. వైవీ సుబ్బారెడ్డి జగన్ రెడ్డి ఇద్దరూ స్వామి వారి భక్తులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఘటనకు బాధ్యులైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని ప్రభుతాన్ని కోరారు. శ్రీవారి భక్తుల మనోభావాలను గౌరవిస్తూ తిరుమల పవిత్రతను కాపాడటంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధితో ఉన్నారన్నారు. జగన్ రెడ్డి హయాంలో తిరుమలలో ఆధ్యాత్మికతను పాడుచేసి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చారన్నారు. జగన్ రెడ్డికి దేవుడంటే భయం భక్తి లేవన్నారు ఏ రోజు తిరుమలకి తన భార్యతో వెళ్లిన సందర్భం లేదని గుర్తు చేశారు. తిరుమల స్వామి వారిని అపహాస్యం చేసే విధంగా ఇంటి వద్ద తిరుమల తిరుపతి సెట్టింగులు వేయించి స్వామి వారి ప్రతిష్టను దిగజార్చారన్నారు. వై వి సుబ్బారెడ్డి చేసిన నీచమైన పనికి క్షమాపణ కూడా సరిపోదని ఆత్మార్పణ చేసుకోవడం తప్ప చేసిన పాపానికి ప్రాయశ్చిత్తం లేదన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతీసిన జగన్ రెడ్డి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ పశ్చిమ నియోజకవర్గం నాయకులు నక్కా కృష్ణా, నెల్లూరు నాని, రెంటపల్లి రవికుమార్, పాల్గొన్నారు.

# కనిగిరి నియోజకవర్గానికి ఇరిగినేని సేవలు చిరస్మరణీయం

◆ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి



**కనిగిరి సెప్టెంబర్ 20 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం మోపాడు గ్రామంలో శుక్రవారం మాజీ శాసనసభ్యులు, కీర్తిశేషులు, స్వర్గీయ ఇరిగినేని తిరుపతి నాయుడు 86వ జయంతి సందర్భంగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మోపాడు గ్రామంలోని ఘాట్ వద్ద, మోపాడు, బొట్లగూడూరు లోని పెద్దాయన విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతు 3 సార్లు కనిగిరి శాసనసభ్యునిగా ఎన్నికయ్యారని,ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న ఏకైక వ్యక్తి ఇరిగినేని అని, నియోజకవర్గంలో చిరస్థాయిగా నిలిచిపోయారని, నియోజకవర్గంలో ఆయన సేవలు చిరస్మరణీయమని, ఇరిగినేని రాజకీయ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు కొండిశెట్టి వెంకటరమణయ్య, యలమందల రహీముల్ల, ఇరిగినేని కుటుంబ సభ్యులు ఇరిగినేని రవీంద్రబాబు, గుర్రం వెంకటేశ్వర్లు,టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు, పీసీ పల్లి సింగిల్ విండో మాజీ అధ్యక్షులు గడ్డం బాలసుబ్బయ్య, యారవ శ్రీనివాసులు, మాజీ జెడ్పిటిసి మోరుబోయిన హుస్సేన్ రావు, జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ షరీఫ్, దేవరపు మాల్యాద్రి,పచ్చావా బాబు, కోటపాటి నరసింహారావు, యరసింగ్ రాయుడు, మట్లే రాహుల్, తదితర టిడిపి శ్రేణులు, ఇరిగినేని అభిమానులు, భారీ సంఖ్యలో పాల్గొని పెద్దాయనకు నివాళులర్పించారు.



# వి హెచ్ ఆర్ గ్యాలరీ లో అంతర్జాతీయ కంపెనీలకు చెందిన పెన్నులు పెన్ ఓ ఫిలియా పెన్ షో ప్రదర్శన

## నగర వాసులను ఆకట్టుకొంటున్న రాష్ట్రంలో మొట్టమొదటి పెన్నుల ప్రదర్శన







**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అంతర్జాతీయ కంపెనీలు చెందిన పలు రకాలైన పెన్నులు నగర ప్రజల ముందుకు వచ్చాయని సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు అన్నారు. శుక్రవారం బందర్ రోడ్ పీవీపీ సమీపంలో వి హెచ్ ఆర్ గ్యాలరీ లో అంతర్జాతీయ కంపెనీలకు చెందిన పెన్నులు పెన్ ఓ ఫిలియా పెన్ షో ప్రదర్శన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఉమామహేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25 అంతర్జాతీయ కంపెనీలు తయారుచేసిన వివిధ రకాలైన పెన్నులు అన్ని వర్గాలు ప్రజలు కొనుగోలు చేసే విధంగా పెన్నుల ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఒక కంపెనీతో పోటీపడుతూ మరొక కంపెనీ తయారుచేసిన పెన్నులు నగరవాసులను ఆకర్షిస్తున్నాయని బోండా అన్నారు. వి హెచ్ ఆర్ గ్యాలరీ వాళ్ళ ఇక్కడ ఎక్స్ క్లూజివ్గా పెన్ షోరూమ్ ని ఈ మొగల్రాజపురం రోడ్లో పెట్టడం సంతోషం విజయవాడ నగరంలో బిజినెస్ కాలేజీలు యూనివర్సిటీలు అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయడం మంచి కార్యక్రమం దీన్ని ఇవాళ ఓపెన్ చేసుకోవడం ప్రజలకు అందుబాటులో తీసుకురావడం శుభ పరిణామం అని అన్నారు, ఎన్డీఏ హయాంలో విజయవాడ నగరం అతి త్వరలో మెట్రో సిటీగా తయారవుతుందన్నారు విజయవాడ నగరం కూడా అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించడం తధ్యమన్నారు. అభివృద్ధి జరిగితే వందలాది మంది కి జీవనోపాధి కలుగుతుందన్నారు. యువత ప్రస్తుతం సెల్ ఫోన్లు, కంప్యూటర్లు, తదితర వాటికే అంకితమవుతున్న దశలో వారి దృష్టి మరల చూడటానికే ఇలాంటి ప్రదర్శనలు ఎంతో దోహదపడతాయన్నారుసంస్థ అధినేత హరీష్ దేశాయ్ మాట్లాడుతూ తన సోదరులతో కలిపి 42 సంవత్సరాలుగా స్టేషనరీ వ్యాపారం చేస్తున్నట్లు తెలిపారు. పెన్నుల ప్రపంచాన్ని నగరవాసుల దృష్టికి తీసుకువచ్చే అందుకే అంతర్జాతీయ కంపెనీలకు చెందిన పెన్నుల గ్యాలరీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నగరవాసులు ఈ గ్యాలరీని సందర్శించాలన్నారు. ప్రత్యేక గ్యాలరీ తో పాటు అన్ని వర్గాలకు అవసరమైన వస్తువులను కూడా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. యువతకు మరియు చిన్నారులకు మహిళలకు కావలసిన వస్తువులను ఒకటి రెండు ఫ్లోర్లలో ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా వారు తెలిపారు కార్యక్రమంలో మానవ హక్కుల జాతీయ కౌన్సిల్ ఉపాధ్యక్షులు గుడివాడ కృష్ణ కిషోర్, వ్యాపారవేత్తలు కొప్పురావూరి ప్రసాద్, మరియు పలువురు వ్యాపారవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న కార్మికుల జీతాలు, పిఎఫ్ ఈఎస్ఐ చెల్లింపుల్లో జాప్యాన్ని సహించేది లేదు




**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పెండింగులో ఉన్న కార్మికులు జీతాలు,పీఎఫ్ ఈ ఎస్ ఐ చెల్లింపుల్లో జాప్యాన్ని, నిర్లక్ష్యాన్ని సహించేది లేదని అఖిల భారతీయ సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ నాయకులు పేర్కొన్నారు. విజయవాడలో పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని వన్ టౌన్ లో వున్న షేక్ రాజా సాహెబ్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ను శుక్రవారం యూనియన్ నాయకులు సందర్శించారు. ఆరు నెలలుగా బకాయి పడ్డ జీతాలు, మూడేళ్లుగా చెల్లింపులు లేని పిఎఫ్ ఈఎస్ఐఎల్ పై నెలకొని ఉన్న నిర్లక్ష్యాన్ని తెలియజేస్తూ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులు తీవ్ర ఆవేదన, అసంతృప్తిని వ్యక్తం చేశారు. దీనిపై యూనియన్ నాయకులు స్పందిస్తూ ఆసుపత్రి సూపరింటెండెంట్ ను కలిసి సమ్మె నోటీసు ఇచ్చేందుకు ప్రయత్నించగా సూపరింటెండెంట్ అందుబాటులో లేకపోవడంతో ఆ ప్రయత్నాన్ని వాయిదా వేసుకున్నారు.ఆసుపత్రి ప్రధాన దారిలో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కుంపటి జైకర్ బాబు,మచిలీపట్నం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ శాఖ ప్రెసిడెంట్ టేకి దుర్గ భవాని, మచిలీపట్నం మెడికల్ కాలేజ్ వింగ్ ప్రెసిడెంట్ ముసునూరు నీరజ,మద్దతుగా వచ్చిన ఏపీ ఎస్సీ ఎస్టీ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ అరిసె శ్రీ హరి బాబు, షేక్ షేక్ రాజా ఆసుపత్రి యూనియన్ నాయకులు కుమారి, సునీల, దుర్గ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్ళేది లే- వైద్యులు!!!

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అత్యవసర సేవతో సహా అన్ని రకాల సేవలు బంద్!!!

**మచిలీపట్నం సెప్టెంబర్ 20 (వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం శుక్రవారం




కృష్ణాజిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న వైద్యులు అత్యవసర సేవలతో సహా అన్ని రకాల సేవలు బంద్ చేయనున్నారు. రేపటి నుంచి జిల్లాలో ఉన్న అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆసుపత్రులకు వెళ్ళేది లే అనిబి వైద్యులు తేల్చి చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా ఆరోగ్య శాఖ కార్యాలయం ఎదుట జిల్లాలో ఉన్న పిహెచ్సి డాక్టర్లు అందరూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వైద్యులు శివరామకృష్ణ మాట్లాడుతూ పీజీ లో వైద్యులకు ఉన్నటువంటి ఇన్ సర్వీస్ కోటను తగ్గిస్తూ ప్రభుత్వం జీవో నెంబర్ 85 విడుదల చేసింది. ఒకవైపు వైద్యులు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తూ రోగులకు ఎల్లవేళలా వైద్యం అందిస్తూ తమ ఉన్నత చదువుకు సిద్ధం కావటానికి టైం సరిపోవటం లేదని అందుకే గతంలో ఉన్న ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పని చేసే వైద్యులకు ఇన్ సర్వీస్ కోటను ఏర్పాటు చేసారు అని అన్నారు. ఇప్పుడు ఉన్న ప్రభుత్వం పీజీ చదవడానికి వైద్యుల ఇన్ సర్వీస్ కోటను తగ్గిస్తూ ప్రభుత్వ ఆర్డర్ ను విడుదల చేసింది అని తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నిరసన తెలియచేస్తున్నామని అన్నారు. వెంటనే జీవో 85ను రద్దు చేయాలంటూ డిమాండ్ చేశారు. కార్యాలయం ముందు "వుయ్ వాంట్ జస్టిస్" అంటూ నినాదాలు చేశారు. రేపటి నుంచి ప్రభుత్వం 85 జీవో ని రద్దు చేసే వరకు ప్రతిరోజు డిఎంహెచ్ఓ కార్యాలయం ముందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసిన వైద్యులు శాంతియుతంగా తమ నిరసన తెలియజేయ్యనున్నారు అని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో డాక్టర్ కే ఎం ఆర్ కిషోర్ ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ డాక్టర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ, డాక్టర్ బి శ్రీనివాస్ పెనమలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బి అరుణ్ కుమార్ ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ డాక్టర్స్ అసోసియేషన్ ట్రెజరర్, డాక్టర్ దీప్తి మోటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తదితరులు పాల్గొన్నారు

# వంద రోజుల్లోనే ప్రజల మన్ననలు పొందిన ప్రజా ప్రభుత్వం

## -ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు



**కాకినాడ సెప్టెంబర్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రభుత్వం ఏర్పడ్డ వంద రోజుల్లోనే ప్రజల మన్ననలు పొందిన ప్రభుత్వం తెలుగుదేశం, జనసేన, భాజపా కూటమి ప్రభుత్వమని కాకినాడ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు అన్నారు. ఎన్ డి ఎకూటమి ప్రభుత్వం 100 రోజులలో సాధించిన ప్రగతిపై ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కాకినాడ సిటీ నియోజకవర్గం పర్లోవపేట ఎఎంజీ స్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసినా, రాష్ట్రం ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజాపాలన సాగించిందని తెలిపారు. ఇచ్చిన మాటా ప్రకారం పెన్షన్ ఒకేసారి వెయ్యి పెంచి నాలుగు వేలు చేయడమే కాకుండా,హామీ ఇచ్చిన మేరకు మూడు వేలతో కలసి రూ.7 వేల లను మొదటి నెల ఒకటవ తారీఖునే ఇచ్చామని తెలిపారు. అంతే కాకుండా ఒకటవ తేదీ సెలవు వస్తుందని లబ్దిదారులు ఇబ్బంది పడకూడదు అనే ఆలోచనతో ముందు నెల 30వ తారీఖునే పెన్షన్ అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదని అన్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం అయిన తరువాత ఇచ్చిన మాటప్రకారం మొదటి సంతకం మెగా డీఎస్సీ పై పెట్టి 16 వేల టీచర్ పోస్టులకు భర్తీ చేస్తున్నారని వివరించారు. చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ నాయకత్వంలో ఎమ్మెల్యేలు అంతా ప్రజల కోసం అలుపెరుగని సేవ చేయడానికి సిద్దంగా వున్నామని తెలిపారు. అనంతరం కొన్ని ప్రాంతాల్లో తిరిగి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను అతికించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, ఓమ్మి బాలాజీ, తుమ్మల సునీత, శివ,బిజెపి నాయకులు గట్టి సత్యనారాయణ, కో -కన్వీనర్ గంగాధర్,మండల అధ్యక్షులు గాలి దేవర శేఖర్,జనసేన నాయకులు సిటీ వైస్ ప్రెసిడెంట్ అడబాల సత్యనారాయణ, మద్దుకూరి రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథం ప్రారంభోత్సలో

## -ఎంపీ నగేష్,ఎమ్మెల్యే పాయల్ శంకర్,ఎమ్మెల్యే బొజ్జు పటిల్.

**అదిలాబాద్ సెప్టెంబర్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పధాని నరేంద్ర మోడీ గొప్ప ఆలోచనతో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని ప్రవేశపెట్టి కులవృత్తులను ఆదుకోవడం జరుగుతుందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు.శుక్రవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని పిఎంఆర్సి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పీఎం విశ్వకర్మ తొలి వార్షికోత్సవ వేడుకలు పాల్గొని మాట్లాడారు.

# భీమవరంలో బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ నూతన కార్యాలయం

BAJAJ | Allianz
General Insurance Co. Ltd.

**భీమవరం: సెప్టెంబర్ 20 (వార్తా ప్రభ ప్రతినిధి)**భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలలో ఒకటైన బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ ఆంధ్రప్రదేశ్‌లోని భీమవరంలో దాని కొత్త కార్యాలయాన్ని ప్రారంభించడాన్ని ప్రకటించింది. ఈ వ్యూహాత్మక విస్తరణ భారతదేశంలోని టైర్ 2 మరియు టైర్ 3 నగరాల్లో ఇన్సూరెన్స్ వ్యాప్తిని పెంచడం మరియు మన పౌరులకు ఆర్థిక స్థిరత్వాన్ని అందించడమే లక్ష్యంగా కలిగి ఉంది. బజాజ్ అలియంజ్ తన నైపుణ్యంతో భీమవరం ప్రజలకు వినూత్న ప్రోడక్టులు మరియు పరిష్కారాలను మరింత చేరువ చేయాలని లక్ష్యంగా పెట్టుకుందని ఆ సంస్థ ప్రాంతీయ ప్రతినిధి అమితేష్ ఆనంద్‌చెప్పారు. వినియోగదారుల అవసరాలను అవాంతరాలు లేకుండా తీర్చడానికి టెక్నాలజీతో కూడిన విస్తృత శ్రేణి సేవలను కంపెనీ అందిస్తుందన్నారు. బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ దాని ఉనికిని మరింత బలోపేతం చేయడానికి, ఈ ప్రాంతంలో దాని కస్టమర్లకు సేవలు అందించడానికి ఈ కొత్త కార్యాలయం ఒక వ్యూహాత్మక హబ్‌గా ఉపయోగపడుతుందన్నారు. బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ నూతన కార్యాలయం పశ్చిమగోదావరి జిల్లా భీమవరం లోని టౌన్ హాల్ రోడ్డు దరి మూడోవ అంతస్తు డోర్ నం-23-4-70/3 లో ఏర్పాటు చేశామని. నగరంలోని ప్రజలు ఇన్సూరెన్స్ అవసరాలకు తమ కార్యాలయాన్ని పని వేళలో సంప్రదించాల్సిందిగా ఆయన కోరారు.

# హర్యానా గవర్నర్ చే ఎక్సలెన్స్ జాతీయ అవార్డు 24 అందుకున్న డాక్టర్.కుమార్ నాయక్



**విజయవాడ సెప్టెంబర్ 20 (వార్తా ప్రభ ప్రతినిధి)**:స్వచ్ఛంద సేవా సంస్థలు, కళావేదికలు ,ఉద్యోగ సంఘాలు, సాహితీ సంస్థలు, సినిమా సంఘాలో జాతీయ, అంతర్జాతీయ, రాష్ట్రీయ, జిల్లా ,గ్రామీణ స్థాయిలో 60 సంఘాల్లో ఉంటూ విశేష సేవలు అందిస్తున్నందుకు హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా హైదరాబాదులోని ఆయన నివాస గృహంలో డాక్టర్. కుమార్ నాయక్ ఎక్సలెన్స్ జాతీయ అవార్డు 24 అవార్డు అందుకున్నారు. ఒక వ్యక్తి ఇన్ని సంఘాల్లో వివిధ హోదా ల్లో ఉంటూ నిత్యము సేవలందిస్తూ ముందుకు సాగడం ప్రశంసనీయం. ఈ కార్యక్రమంలో ఫిలంత్రోఫిక్ సొసైటీ జాతీయ అధ్యక్షులు అద్దంకి రాజా, బి.జె.పి.రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రొయ్యూరు శేష సాయి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. జనవరి 2024 న రాజమహేంద్రవరంలో జరిగిన అంతర్జాతీయ తెలుగు మహాసభల్లో సేవలు అందించినందుకు గాను నాగాలాండ్ గవర్నర్ లా.గణేషన్ చేతుల మీదుగా" ప్రశంసా పత్రం" ఇదివరలో అందుకున్నారు. శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ అనిల్ చంద్ర పునేట,ఒరిస్సా ముఖ్యమంత్రి గిరిధర్ ఘమంగో చేతుల మీదుగా అవార్డులు అందుకున్న ఘనత డాక్టర్.కుమార్ నాయక్ దక్కింది.ఎక్సలెన్స్ జాతీయ అవార్డు 24 అందుకోవటం చాలా ఆనందంగా ఉందని కుమార్ నాయక్ అన్నారు.

# అమ్మ ప్రబోధ గీతిక



కష్టపడితే గెలుపు
జీవితంలో మలుపు
గమ్యం చేరు వరకు
ఉండకూడదు అలుపు
అవకాశం తట్టును
ఒక్కమారే తలుపు
చరిత తిరిగేస్తే
ఈ సత్యమే తెలుపు
త్యాగానికి చిహ్నము
జెండాలోని ఎరుపు
పవిత్రతకు మూలము
లోకంలోని తెలుపు
కొన్ని సార్లు మంచిది
జీవితాల్లో మరుపు
ఉంటేనే శ్రేష్టము
కవిత్వంలో మెరుపు
అసూయ జీవితాన
హాని చేసే కురుపు
అమ్మ ఒడి పిల్లలకు
మెత్తని పూల పరుపు
సాధన చేస్తేనే
అవుతుంది మది అదుపు
పొదుపు గనుక చేస్తే
ఉండదు కదా! కుదుపు

**-గద్వాల సోమన్న**
9966414580

# అంగన్వాడి సమస్యలను పరిష్కరించాలి

**కోరుట్ల, సెప్టెంబర్ 20 (వార్తా ప్రభ ప్రతినిధి)**::తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అంగన్వాడీ టీచర్లు ఆయల సమస్యలు పరిష్కరించాలనిసిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి కి అంగన్వాడి రాష్ట్ర అధ్యక్షురాలు మేకల సాయిశ్వరి విజ్ఞప్తి చేశారు.. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ఏఐటీయూసీ అనుబంధ అంగన్వాడి టీచర్, ఆయా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు నిర్వహిస్తుమన్నారు..అంగన్వాడీ టీచర్లు మరియు ఆయాలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రెండు లక్షల రూపాయలు ఇవ్వాలని పోరాడుతున్న తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి కచ్చితంగా అంగన్వాడీ టీచర్లకు రిటైర్ బెనిఫిట్ కింద రెండు లక్షల రూపాయలు ఇస్తామని ఆయాలకు లక్ష రూపాయలు ఇస్తామన్నారన్నారు.అలాగే మినీ అంగన్వాడీ టీచర్లకు మెయిన్ అంగన్వాడి టీచర్ల వేతనాలతో కలిపి ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు కూడా ఎలాంటి జీవో ఇవ్వకుండా కేవలం అంగన్వాడీ టీచర్లు రిటైర్ అయితే లక్ష రూపాయలు మాత్రమే ఆయాలు రిటైర్ అయితే 50 వేల రూపాయలు మాత్రమే ఇస్తున్నారని కావున సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి అంగన్వాడీ సమస్యను తీసుకువెళ్లాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి కి ఏఐటీయూసీ అనుబంధ అంగన్వాడి అసోసియేషన్ ఆధ్వర్యంలో మేకల సాయిశ్వరి కోరుట్లలో చాడ వెంకటరెడ్డి కివిన్నవించడం జరిగిందన్నారు.

# దక్షిణ ఎసిపిగా బాధ్యతలు తీసుకున్న ఉడతా బంగారు రాజు



**విజయవాడ, సెప్టెంబర్ 20 (వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ దక్షిణ ప్రాంత ఎసిపిగా ఉడతా బంగారు రాజు శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇప్పటి వరకు అవినీతి నిరోధక శాఖలో డిఎస్పిగా పనిచేసిన బంగారు రాజును ప్రభుత్వం ఇటీవల సాధారణ బదిలీలలో భాగంగా విజయవాడ కమీషనరేట్ కు బదిలీ చేసింది. వివాదారహితంగా, స్నేహపూర్వకంగా, నిష్పక్షపాతంగా, పనిచేసే రాజుకు ప్రతీ చోటా బాధితులకు న్యాయం చేస్తారని, ప్రతి ఫిర్యాదుకు రసీదు ఇస్తారన్న పేరుంది. నగరంలో అత్యంత కీలకంగా, విఐపిల నివాస ప్రాంతంగా ప్రసిద్ధి చెందిన ఈ ఏరియాల కృష్ణ లంక, సూర్యారావుపేట, గవర్నర్ పేట పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉంది. సర్వీసు తొలి రోజుల్లో పెనమలూరు, సింగ్ నగర్, సూర్యారావు పేట, కృష్ణా లంక, కొత్తపేట, ఇబ్రహింపట్నంలలో ఎస్ఐగా , నగరంలో ట్రాఫిక్ ఎస్ ఐ గా బాధ్యతలు నిర్వహించారు. స్పెషల్ బ్రాంచ్, టాస్క్ ఫోర్స్, ఇమ్మిగ్రేషన్, పోలీసు శిక్షణ కళాశాల లలో పనిచేసి పదోన్నతిపై ఏలూరు సిఐగా వెళ్లారు. మైలవరం, విజయవాడ రైల్వే స్టేషన్ లలో సిఐగా పనిచేస్తూ మరో సారి పదోన్నతిపై ఎసిబిలో డిఎస్పిగా విధులు నిర్వహించారు. స్పెషల్ బ్రాంచ్ ఎస్ ఐగా తొలి సైబర్ నేరస్తుడుగా ప్రసిద్ధి నొందిన కోలా కృష్ణ మోహన్ కేసును ఒక కొలిక్కి తెచ్చారు. ఏలూరు సిఐ గా వున్నప్పుడు జరిగిన 3 హత్య కేసులలో నిందితులకు జీవిత ఖైదు పడేలా చేసారు. రైల్వే సిఐగా రూ.70 లక్షల విలువైన బంగారం రికవరీ చేసి డిజిపి నుండి రివార్డులు అందుకున్నారు. మైలవరం సిఐగా ఉత్తమ ఇన్స్ స్పెక్టర్ అవార్డు తీసుకున్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం తన జోన్ పరిధిలోని సిబ్బందితో మాట్లాడుతూ యువత, విద్యార్థుల మంచి భవిష్యత్తుకు బాటలు వేస్తూ వారు గంజాయి, మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా చూడాలన్నారు. రౌడీ కార్యకలాపాలు మానుకోలేని వారిని కౌన్సిలింగ్ ద్వారా మార్చడం తన ముఖ్య విధిగా భావిస్తున్నానని, అందుకు సిబ్బంది సహకరించాలని కోరారు.

# వినాయకుడి మండపం వద్ద ప్రత్యేక పూజలు చేసిన, ఎసిపి, సిఐలు



**కూకట్ పల్లి,సెప్టెంబర్20 (వార్తాప్రభ)** కూకట్ పల్లి కె.పి.హెచ్.బి. టెంపుల్ బస్ స్టాప్ వద్ద కె.పి హెచ్.బి. కల్చర్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద గణేష్ ఉత్సవ కమిటి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి,రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యు లు శేరి మమత సతీష్ రెడ్డి సారథ్యంలోనీ మండపం వద్ద ముఖ్య అతిథులుగా కూకట్ పల్లి ఏసిపి కాపు గంటి శ్రీనివాస రావు,కూకట్ పల్లి ట్రాఫిక్ ఏసిపి వెంకటయ్య,కూకట్ పల్లి సీఐ ముత్తు, కె.పి.హెచ్.బి. సిఐ వెంకటేశ్వరావు లు పాల్గొని గణనాథుని పూజలు నిర్వహించారు.గత 14 రోజులుగా గణనాథుని దీవెనలు కె.పి.హెచ్.బి. ప్రజల ఆశీర్వాదంతో ప్రతిరోజు ఇక్కడ కార్యక్రమాలు జరుగుతున్నాయని శనివారం జరగబోయే నిమజ్జన కార్యక్రమానికి బందోబస్తు సహాయ సహకారాలు అందించాలని శేరి సతీష్ రెడ్డి కోరారు. ఆహ్వానాన్ని గౌరవించి పూజకు విచ్చేసిన అతిథులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొత్తగూడెం ఫణీంద్ర, డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ దిండి అరవింద్ రెడ్డి, కాంటెస్టెడ్ ఎం ఎల్ ఏ సంజీవరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దళిత రత్న మేకల్ మైకేల్, బి బ్లాక్ అధ్యక్షురాలు రేష్మ, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పిడికిడి గోపాల్ చౌదరి, లక్ష్మీనారాయణ, బిజెపి లక్ష్మి,సుభాష్, కళ్యాణ్, మణీ,బాబున్న, రామకృష్ణారెడ్డి, మోహిస్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీలకు పునర్జీవం పోసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం



**కోడూరు,సెప్టెంబరు20(వార్తా ప్రభ)**:వైసీపీ ప్రభుత్వంలో నిధులు, లేక ఇబ్బంది పడిన గ్రామ పంచాయతీలకు పునరుజ్జీవం పోసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తైన సందర్భంగా శుక్రవారం కోడూరు మండల పరిధిలోని మాచవరం గ్రామంలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం గ్రామసభకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ విచ్చేశారు. ముందుగా ఇంటింటికి తిరిగి 100 రోజులలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి కరపత్రాలు అందించి, ప్రజల యోగక్షేమలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా తమ ప్రభుత్వం గత ప్రభుత్వం మాదిరిగా కక్ష సాధింపు చర్యలు చేపట్టక ,గ్రామీణ అభివృద్ధి పైనే దృష్టి సారించిందని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లక్ష రూపాయల చొప్పున 400 పంచాయతీలకు సొంత నిధులు కేటాయించి గ్రామ అభివృద్ధికి దోహదపడుతున్నారని తెలిపారు.మాచవరం గ్రామంలో గత టిడిపి ప్రభుత్వంలో చాలావరకు సిమెంట్ రోడ్లు వేసామని, ప్రస్తుత ప్రభుత్వంలో ఇంకా మిగిలిన రోడ్లన్నీ వేసి నూటికి నూరు శాతం అభివృద్ధి పరుస్తామని హామీ ఇచ్చారు.ప్రజలకు భయభ్రాంతులనుంచి విముక్తి కలిగించిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారుతమ ప్రభుత్వంలో మెగా డీఎస్సీ ద్వారా నిరుద్యోగ యువతకు 16,437 ఉద్యోగాలు, పింఛన్ ఒకేసారి రూ.4వేలకు పెంపు, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఒకటో తేదీ జీతాలు, రూ.1674.47 కోట్లు బకాయిల చెల్లింపు, అన్నా క్యాంటిన్ల పునః ప్రారంభం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, బుడమేరు ముంపు బారిన పడిన విజయవాడ ప్రజలకు చంద్రబాబు స్వయంగా అందించిన సహాయక చర్యలు తమ ప్రభుత్వం వంద రోజుల్లో ప్రజలకు చేసిన సేవలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్ శ్రీనివాస్, ఎంఈఓ రామదాసు, శ్రీనివాసరావు, గ్రామసర్పంచ్ అప్పికట్ల లక్ష్మి,, కూటమి నాయకులు బండే శ్రీనివాసరావు, మర్రె గంగయ్య, ఉల్లి శేషగిరిరావు, కొల్లూరు వెంకటేశ్వరరావు, బండి రాఘవ,కురాకుల శివయ్య, కూరాకుల ప్రసాద్, రెడ్రౌతు కృష్ణబాబు, నరహరిశెట్టి మాణిక్యాలరావు, కాగిత రామారావు, బచ్చు వెంకటేష్, పూత బోయిన సాయిబాబు, గోగినేని సోమశేఖర రావు, తోట సోమశేఖర రావు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు స్థానిక పార్టీ నేతలు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేవైఎం అధ్యక్షుడిగా సందీప్ ముదిరాజ్.



**జవహర్ నగర్, సెప్టెంబర్,20:(వార్తా ప్రభ)**బిజెపి జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి సూచన మేరకు జవహర్ నగర్ బిజెపి అధ్యక్షులు కమలాకర్ ఆధ్వర్యంలో నూతన బీజేవైఎం అధ్యక్షున్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా సందీప్ ముదిరాజ్ నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేసారు....ఈ సందర్భంగా సందీప్ ముదిరాజ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగిస్తున్నందుకు నేను తన శక్తికి మించి పార్టీ ఎదుగుదలకు పనిచేస్తానని అలాగే పార్టీ విలువలను, సిద్ధాంతాలను కాపాడుతానని అన్నారు...ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు మహేందర్ యాదవ్, జిల్లా కార్యదర్శి కూర పుణ్య రాజు మాజీ అధ్యక్షుడు అశోక్ గౌడ్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు సంతోష్ గుప్తా, రాంబాబు, ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు బాబు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి జోగారావు, బిజెపి నాయకులు యాదగిరి, నవీన్, రాకేష్, శివ యాదవ్, శ్రీకాంత్, దుర్గేష్, సాయి పవన్ తదితరులు పాల్గొన్నారు...

# పాలకాయ తిప్ప మెరైన్ సీఐగా రావి రమేష్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



**కోడూరు,సెప్టెంబర్20 (వార్తా ప్రభ)** :కోడూరు మండల పరిధిలోని పాలకాయ తిప్ప మెరైన్ పోలీస్ స్టేషన్ సీఐగా రావి రమేష్ రెడ్డి శుక్రవారం నాడు స్థానిక మెరైన్ పోలీస్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరించారు .విశాఖపట్నం కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ ఎస్పి రవివర్మ ఉత్తర్వులు మేరకు రమేష్ రెడ్డి ఎస్ హెచ్ ఓ గా చార్జి తీసుకున్నారు.సందర్భంగా స్థానిక మెరైన్ సిబ్బంది నూతన సీఐ కి అభినందనలు తెలియజేశారు.

# అట్టహాసంగా ప్రారంభమైన సిబి ఎస్ ఇ -7 క్లస్టర్ గర్ల్స్ బాస్కెట్ బాల్ గేమ్స్.



**జవహర్ నగర్, సెప్టెంబర్,20:( వార్తా ప్రభ)**మేడ్చల్ జిల్లా:శామీర్ పేట్ ఎక్సలెన్షియా సిబి ఎస్ ఇ -7 బాస్కెట్ బాల్ గర్ల్స్ గేమ్స్ ఘనంగా ప్రారంభమయ్యాయి. నాలుగు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతదేశం తరఫున అంతర్జాతీయ బాస్కెట్ బాల్ క్రీడాకారిని పుష్ప సింతల్ కుమార్, ఫెడరేషన్ ఆఫ్ ఇండియా బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు నార్మన్ ఇస్సాక్ హాజరైయ్యారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటలో గెలుపు ఓటములు సహజం అని, క్రీడలు జీవితంలో క్రమశిక్షణ, ఒదిగి ఉండడం నేర్పుతాయి అని చెప్పారు .గెలిచామని గర్వపడకూడదు ఓడామని నిరుత్సాహపడకూడదు, ఓటమి గెలుపుకు నాంది అన్నారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ వెంకట్ మురికి మాట్లాడుతూ తమ కళాశాలలో టోర్నమెంట్ నిర్వహించడం ఎంత సంతోషగా ఉందని అన్నారు. ఈ టోర్నమెంట్లో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల చెందిన విద్యార్థులు పాల్గొన్నారని వివరించారు.రెండు తెలుగు రాష్ట్రాల నుండి అండర్ -14, అండర్ -17, అండర్ -19 విభాగాలలో క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. ప్రతి సంవత్సరం ఎక్సలెన్సీ కళాశాలలో భారతదేశంలో ఉన్న వివిధ క్రీడలు పోటీలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎక్సలెన్షియా సీఈఓ ఈశ్వరన్,బాయ్స్ క్యాంపస్ సెంటర్ హెచ్వోడి రమేష్ ,ప్రిన్సిపల్ నీరజ కౌశిక్, సీబీఎస్ ఇ ఫౌండేషన్ అకాడమిక్ హెడ్ ఏక్ నాథ్, పాఠశాల అధ్యాపకలు తదితరులు పాల్గొన్నారు.

# తాను మరణించినా మరొక ఇద్దరికి చూపునందించిన చిరస్మరణీయుడు రాంబాబు



**కోడూరు,సెప్టెంబర్20(వార్తా ప్రభ)** :తాను మరణించినా మరొక ఇద్దరికీ చూపు అందించేందుకు తన కళ్ళను దానం చేసి ఇమ్మడి రాంబాబు.చిరస్మరణీయుడు గా నిలిచారు.కోడూరు ప్రముఖ వ్యాపారి, ఆర్యవైశ్య ప్రముఖుడు,రేషన్ డీలర్ ఇమ్మడి రాంబాబు( 59) గురువారం ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందారు. తండ్రి ఆశయాల మేరకు రాంబాబు కుమారుడు ఇమ్మడి వంశీకృష్ణ తన తండ్రి కళ్ళు మరొకరికి చూపునివ్వాలని విజయవాడ ఎల్వీ ప్రసాద్ కంటి హాస్పిటల్స్ వారికి రాంబాబు నేత్రాలను దానం చేశారు. ఎల్వి ప్రసాద్ వైద్య బృందం కార్నియాని సేకరించారు.

# కేసిబిఎస్ ప్రగతి కోసం మరింతగా శ్రమిద్దాం

**– అధ్యక్షుడు కోసూరి శ్రీనివాస సత్యనారాయణమూర్తి**

**కాకినాడలో సర్వసభ్య సమావేశం**



**కాకినాడ,సెప్టెంబర్ 20 (వార్తా ప్రభ ప్రతినిధి)** వందేళ్ళ చరిత్ర కలిగిన కేసిబిఎస్ ను మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు సంస్థ సభ్యులు, ఉద్యోగులు మరింత కష్టించి పని చేయాలని ది కాకినాడ కో ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షుడు కోసూరు శ్రీనివాస సత్యనారాయణమూర్తి పిలుపునిచ్చారు. స్థానిక సినిమా రోడ్ లోని కె వి కె రావు ఫంక్షన్ హాల్ లో శుక్రవారం కే సి బి ఎస్ సర్వసభ్య సమావేశం జరిగింది. సభ ను అధ్యక్షుడు కోసూరి తో పాటు ఇతర పాలక వర్గ సభ్యులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సభాధ్యక్షులు కోసూరి శ్రీనివాస సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ పాలకవర్గ సభ్యుల సమన్వయం, ఖాతాదారుల ఆదరణ, ఉద్యోగుల సమిష్టి కృషితో కే సి బి ఎస్ వందేళ్లు పూర్తి చేసుకోవడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ మరింత శ్రమించాలని పిలుపునిచ్చారు. సంస్థ ఉపాధ్యక్షుడు రెడ్డి వీర రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేయడం వల్లే సంస్థ ఎంతో అభివృద్ధి సాధించిందని, రానున్న రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. సందర్భంగా మేనేజర్ చీమలకొండ గంగాధరం వేదికపైకి ఆహ్వానించారు. ఆడిటర్ డి పి ఆర్ స్వామి ఇన్కమ్ టాక్స్ తో పాటు ఇతర సందేహాలను నివృత్తి చేశారు. సమావేశంలో కే సి బి ఎస్ కార్యదర్శి ముమ్మిడి గోవిందు, సభ్యులు కోసూరి లక్ష్మీ ప్రసాద లావణ్య, ముత్తా మధు,ముమ్మిడి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# "కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీని చింపినగుర్తుతెలియని వ్యక్తులు"



**అడ్డగూడూర్ సెప్టెంబర్ 20 (వార్త ప్రభ)**యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందున్న కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీ ని గురువారం రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఫ్లెక్సీని చింపారని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గూడెపు నాగరాజు శుక్రవారం రోజున విలేకరుల సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా గూడెపు నాగరాజు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీ చింపినారని ఫ్లెక్సీ ని చింపిన గుర్తుతెలియని వ్యక్తులు ఎవరనేది త్వరలోనే తెలుసుకొని తగిన బుద్ధి చెబుతామన్నారు . ఫ్లెక్సీలను చింపడం ఇలాంటి పనికిమాలిన చిల్లర పనులను మానుకోవాలన్నారు. ఫ్లెక్సీ చింపిన విషయం పై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తానన్నారు.

## కరాటే పోటీలలో బంగారు పతకం సాధించిన డా॥ కె.కె. ఆర్స్ గౌతమ్ స్కూల్ విద్యార్థి




గుడివాడ,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) : ఈ నెల 14, 15 తేదీలలో ఏలూరులోని సి.ఆర్.ఆర్ కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్ లో నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ - 2024 జరిగాయి. అందులో గుడివాడకు చెందిన డా॥ కె. కె. ఆర్స్ గౌతమ్ స్కూల్ విద్యార్థి బి.జశ్వంత్ ఘనమైన ప్రతిభ చాటాడని ప్రిన్సిపాల్ పి.లక్ష్మీప్రసాద్ తెలిపారు. 14 సంవత్సరముల లోపు బాలుర వ్యక్తిగత కటా విభాగములో 9వ తరగతి విద్యార్థి బి.జశ్వంత్ ప్రథమ స్థానం సాధించి గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నాడు. గెలుపొందిన విద్యార్థిని మరియు కోచ్ ఎన్. వెంకటేశ్వరరావు లను పాఠశాల ఆవరణలో జరిగిన సభలో ప్రిన్సిపల్స్ సత్యారామ్, లక్ష్మీప్రసాద్, జ్యోతి, ప్రశాంతి లు అభినందించారు.

## రంగయ్య అప్పారావుపేటలో మన మంచి ప్రభుత్వం కార్యక్రమం



హనుమాన్ జంక్షన్,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) : ప్రజల మంచిని ఆకాంక్షించి ప్రజా ఆశీస్సులతో అఖండ విజయం సాధించిన కూటమి మన మంచి ప్రభుత్వం ఏర్పరచి 100 రోజుల్లోనే ప్రధానమైనటువంటి హామీలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నెరవేర్చారని తెలుగుదేశం పార్టీ నాయకులు లింగం శ్రీధర్ అన్నారు. మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో రంగయ్య అప్పారావుపేట తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ధోనె అశోక్, సీనియర్ నాయకులు కానూరు వేణుగోపాలరావు, లింగం విశ్వేశ్వరరావు తదితరులు ఇంటి ఇంటికి వెళ్లి 100 రోజుల పాలన గురించి వివరించారు. అవ్వతాతల పెన్షన్లను 4 వేలకు పెంచుతానని ఇచ్చిన హామీ మేరకు మూడు నెలల్లో బకాయిలతో కలిపి మొత్తం పింఛను ఇస్తూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే అమల్లోకి తీసుకువచ్చి అవ్వ తాతల రుణాన్ని తీర్చుకున్నాడు అన్నారు. ప్రజల కష్టాలలో అప్పుడిలా ఎలా చంద్రన్న నిలబడగలడో గతంలో హుదూద్ తుఫాన్ లోను మొన్న విజయవాడ వరదల్లోనూ ప్రజల రక్షణకు చేసిన చర్యలు కళ్ళకు కట్టేలా చూపాయన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అమలుపరిచిన అన్న క్యాంటీన్లను గత వైసిపి ప్రభుత్వం రద్దు చేయగా నేడు చంద్రన్న బాధ్యతలు స్వీకరించిన అనంతరం వాటిని తిరిగి తెరచి పేదలకు ఐదు రూపాయలకే అన్నాన్ని అందుబాటులోకి తీసుకువచ్చాడు అన్నారు. పేదలకు పట్టెడన్నం పెట్టలేని జగన్ రెడ్డి,గత ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ లతో ఎటువంటి చెత్త పనులు చేసిందో ఒక్కొక్కటి వెలుగులోకి వస్తుంటే నమ్మశక్యం కాని పరిస్థితి ఎదుర్వుతోందని చివరికి దైవ సేవలోనూ నాసిరకపు ఆహార పదార్థాలను వినియోగించారంటే చివరికి జగన్ కు దేవుడంటే కూడా భయం లేదని అర్థమవుతుందన్నారు... ఈ కార్యక్రమంలో నల్ల రాజు, అప్పారావుపేట గ్రామ సెక్రెటరీ రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## మహానటుడు "అక్కినేని"



గుడివాడ,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) : మహానటుడు అక్కినేని అని తెలుగు ప్రజలు ఉన్నంతకాలం వారి గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారని అక్కినేని నాగేశ్వర రావు కళాశాల సెక్రెటరీ అండ్ కరెస్పాండెంట్ కాట్రగడ్డ సింహాద్రి అప్పారావు పేర్కొన్నారు. స్థానిక కళాశాలలో అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి ప్రారంభ వేడుకలను శుక్రువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్కినేని కళారంగానికి చేసిన సేవలను కొనియాడారు. కళాశాలలో ఏర్పాటు చేసిన అక్కినేని నాగేశ్వర రావు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమములో కళాశాల పాలక వర్గ ప్రెసిడెంట్ శ్రీ ఎల్.ఆర్.కె. ప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి బి.ఎస్.ఎస్.పద్మజ, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొని అక్కినేని విగ్రహం వద్ద పూలు సమర్పించి నివాళులర్పించారు.

## ఎలిసి ఆఫ్ గుడివాడ ప్రగతి ఆధ్వర్యంలో ఉచిత సైకిళ్ల పంపిణీ



గుడివాడ,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) : లయన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ ప్రగతి వారి ఆధ్వర్యంలో క్లబ్ సేవా మహోత్సవంలో భాగంగా గుడివాడ రూరల్ మండలంలోని బిల్లపాడు హైస్కూల్ నందు విద్యార్థినీలకు ముఖ్య అతిథిగా ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఏండ్రోస్ పిడిజి ల ఎల్ ఎన్ ఈఎన్ జి. పి. సుభాష్ బాబు, మల్పూరి ఉపేంద్ర, మరియు డి. జొని కుమారి లు ప్రత్యేక అతిదిలు గా.. ఆర్ సి ఉప్పుదష్ట రాంబాబు, జెడ్ సి వి. కృష్ణ కిషోర్ లు క్లబ్ సీనియర్ సభ్యులు సనకా సుబ్బారావు అధ్యక్షతన సభకు హాజరు అవ్వగా.. విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగములు పూర్తి అయిన పిదప అతిథులకు ఆర్ సి రాంబాబు చేతులమీదుగా సన్మానించడం జరిగింది. తదుపరి 20 మంది విద్యార్థినులకు సైకిల్స్ అతిథుల చేతులమీదుగా అందజేశారు. చివరగా సైకల్స్ పొందిన విద్యార్థినులు వారి సైకిల్ మీద తొక్కుతూ సంతోషముగా ఇళ్లకు బయలదేరటంతో కార్యక్రమము ముగిసింది. ఈ కార్యక్రమం లో సెక్రెటరీ అన్నే నవీన్, జాయింట్ సెక్రెటరీ ఏ. నీరజ, సనకా సుబ్బారావు, కె వి రమణ, ఎం. వీర శేఖర్, ఉరిటి రామారావు, వరప్రసాద్, కృష్ణం రాజు , పామర్తి కేశవరావు మరియు హెచ్ ఎం విద్యార్థి విద్యార్థినీలు హజరయ్యారు.

## భక్తుల మనోభావాలను దెబ్బతీసిన వారిపై కఠిన చర్యలు గైకొనాలి..

● బిజెపి మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ సూరే గాంధీ




గుడివాడ,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) : కలియుగ వెంకటేశ్వర స్వామి స్వయంభువైన తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డు ప్రసాదంలో గత ప్రభుత్వం దారుణంగా భక్తులు మనోభావాలను దెబ్బతీసిందని లడ్డూలో వాడాల్సిన నేతిని స్వచ్ఛంగా వాడకుండా అనేక రకాల కల్తీలకు పాల్పడ్డారని ప్రజా ప్రభుత్వమైన ఈ ప్రభుత్వం భక్తుల మనోభావాలను గౌరవించి గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను ఆధారాలతో సహా ప్రజలకు చూపించి తప్పు చేసింది ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని ప్రజలకు గత వైసిపి పాలనకు దేవస్థానం పాలకమండలి తీసుకున్న నిర్ణయాలపై ఎన్నో అనుమానాలు ఉన్నాయని వాటిని నిజాలు నిగ్గు తేల్చి ప్రజల ముందు ఉంచాలని మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ సూరే లక్ష్మీనారాయణ (గాంధీ) కోరారు. ఈరోజు గుడివాడలో విలేకరుల సమావేశంలో గాంధీ మాట్లాడుతూ భక్తులు మనోభావాలను గౌరవిస్తూ గతంలో వేసినటువంటి టెండర్లను రద్దు చేయాలని వెంటనే కొత్త ట్రెండ్లను పిలవాలని అందులో ప్రభుత్వ డిగ్రీలకు భాగం కల్పించాలని భక్తులు మనోభావాలు అనుగుణంగా పాలకమండలిని కొత్తగా వెయ్యాలని అందులో ఎటువంటి అవినీతిపరులని వేయకుండా హిందూ మనోభావాలను గౌరవించే ఉన్నతమైన గుణం కలిగిన వారిని పాలకమండలిలో వేయాలని కోరారు ప్రపంచవ్యాప్తంగా తిరుమల తిరుపతికి భక్తులు ప్రత్యేక స్థానం ఉందని ఏ నిర్ణయాలు తీసుకున్న భక్తుల మనోభావాలను గౌరవించే విధంగా తీసుకోవాలని కోరారు గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హిందూ దేవాలయ విషయాల్లో చాలా తప్పులు చేశారని దేవదేవుల ఆగ్రహంతోనే ఆ ప్రభుత్వం మట్టి కట్టుకొని పోయిందని దేవాలయ ధర్మశాయ శాఖలో గత ప్రభుత్వాన్ని చేసిన అవినీతిలను బయటపెట్టి తప్పు ఎవరు చేసినా కఠినంగా శిక్షించాలని కోరారు.

## విజయవంతమైన గుడివాడ -జాబ్ మేళా కార్యక్రమం..

● మొత్తం 236 మంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా, వారిలో 24గురు ఎంపిక.. మిగిలిన వారిలో 113 మంది షార్ట్ లిస్టెడ్..




గుడివాడ,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపిఎస్-ఎస్‌డిసి), జిల్లా ఉపాధి కల్పన శాఖ, డి ఆర్ డి ఎ - సీడాప్ మరియు ప్రభుత్వ ఐటిఐ కళాశాల, గుడివాడ సంయుక్త అద్వర్యంలో, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను శుక్రవారం గుడివాడ లోని ప్రభుత్వ ఐటిఐ కళాశాల నందు "జాబ్ మేళా" నిర్వహించినట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి డి.విక్టర్ బాబు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు మరియు గుడివాడ ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్. గౌరీమణి సంయుక్తంగా తెలియజేసారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధి కల్పన శాఖ వొకేషనల్ అధికారి బ్రహ్మం మాట్లాడుతూ అధిక సంఖ్యలో నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగాలను కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం అధ్వర్యంలో ఈ జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే కళాశాల ప్రిన్సిపాల్ ఎల్. గౌరీమణి మాట్లాడుతూ, ఉద్యోగం చిన్నదా, పెద్దదా అన్న అపోహను యువత పెట్టుకోవద్దని, ఉద్యోగం చేసుకుంటూ వెళ్తే అదే ఆ వ్యక్తులను ఉన్నత స్థితికి తీసుకెళ్తుంది అని తెలిపారు. ఈ జాబ్ మేళా లో టెక్నోటాస్క్ బిజినెస్ సొల్యూషన్స్ ప్రైవేటు లిమిటెడ్, ముత్తూట్ మనీ లిమిటెడ్, ముక్కు ఫైనాన్షియల్ కన్సల్టింగ్ ప్రైవేటు లిమిటెడ్, వరుణ్ మోటార్స్, రిలయన్స్ డిజిటల్ ప్రముఖ కంపెనీల ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించారని వారు తెలిపారు. మొత్తంగా 236 మంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా, వారిలో 24 ఎంపిక కాగా మిగిలిన వారిలో 113 మంది షార్ట్ లిస్టెడ్ అయ్యారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి శ్రీకాంత్, ఉపాధి కల్పన శాఖ వొకేషనల్ అధికారి, కళాశాల టిపిఓ జయరాం, వేణు, కళాశాల సూపరిడెంట్ శ్రీనివాస రావు ఏపిఎస్ఎస్‌డిసి సంస్థ సిబ్బంది ఎన్.నాగాంజనేయులు, పి.శేషు బాబు, కళాశాల అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## కట్టుబడిపాలెం లో "స్వచ్ఛతా హి సేవ"



జి.కొండూరు,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) : స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా మండలం లోని కట్టుబడిపాలెం గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ దొంతాల సత్యవతి ఆధ్వర్యంలో, గ్రామపంచాయతీ కార్యదర్శి ఐ. రామచంద్రరావు పర్యవేక్షణలో ముమ్మరంగా పారిశుద్ధ పనులు జరుగుతున్నాయి.శుక్రవారం గ్రామంలోని ఆర్ అండ్ బి రహదారి పక్కన మాన్ పవర్, మిషినరీ సహాయంతో చెత్తకుప్పలను తొలగించ డం జరిగింది.జేసిబి తో రహదారి ఇరువైపులా జంగిల్ క్లియరెన్స్ పనులు నిర్వహించారు.గ్రామ సర్పంచ్ సత్యవతి పారిశుధ్య కార్యక్రమాల్లో పాల్గొనడం విశేషం.ఈ కార్యక్రమంలో దొంతాల పూర్ణ చంద్రరావు,గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నా రు.

## ఈనెల 22న ఐ.ఎం.ఏ. గుడివాడ శాఖ వారీ ఆధ్వర్యంలో నందివాడ మండలంలో మెగా మెడికల్ క్యాంపులు..

గుడివాడ,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) : ఇటీవల కాలములో మన రాష్ట్రములో సంభవించిన వరదలు విపత్తులో ముఖ్యముగా కృష్ణాజిల్లా నందివాడ మండలము లోని పలు గ్రామములు బుడమేరు వరద వలన ముంపుకు గురైనవి. పెద్దఎత్తున సహాయ కార్యక్రమాలు నిర్వహించినారు. రాష్ట్ర ప్రభుత్వం, స్వచ్ఛంధ సంస్థలు వరద బాధితులను ఆదరించినారు. ఇట్టి వరద విపత్తు కాలములో పలు వ్యాధులు వ్యాపించుటకు అవకాశము గలదు. సమర్ధవంతముగా ఎదుర్కోవలసిన బాధ్యత మనందరిపై గలదు. యిట్టి పరిస్థితులలో నందివాడ మండలము లోని పుట్టగుంట, రామాపురం, రుద్రపాక గ్రామములలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్, గుడివాడ వారు ఆధ్వర్యములో డాక్టర్లు పరస్పర సహకారముతో ఈనెల 22వ తేదీన (ఆదివారము రోజున) ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పై సెంటర్లు అనగా రుద్రపాక, రామాపురం, పుట్టగుంట, గ్రామాలలో (ఒకే రోజు, ఏకకాలములో, మూడు సెంటర్లులో) ఉచిత మెగా మెడికల్ క్యాంపులు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ప్రతి సెంటరులోని పిల్లల నుండి పెద్దల వరకు సంబంధించి చర్మవ్యాధులు, షుగర్, ముక్కు, చెవి, గొంతు, కందరములు, ఎముకలు, పళ్ళు, మొదలగు వ్యాధులు సంబంధించిన స్పెషల్ ఆయా గ్రామము లలో పరీక్షలు నిర్వహించి, తగు అవగాహన కల్పించి, ఉచితముగా మందులు అందచేయబడును. అందరూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్, గుడివాడ వారీ ఆధ్వర్యములో పరస్పర సహాయ సహకారములతో డాక్టర్లు నిర్వహించు ఉచిత మెగా మెడికల్ ది.22-9-2024 ఆదివారం ఉదయం 9.30 గంటల నుండి రుద్రపాక, పుట్టగుంట, రామాపురం సెంటర్లులో యావన్మంది పెద్దఎత్తున పాల్గొని సద్వినియోగ పర్చుకోవాలనీ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గుడివాడ, కృష్ణాజిల్లా అధ్యక్షులు డా. పాలడుగు వెంకట్రావు, సెక్రటరీ డా. పిన్నమనేని శివరామ కృష్ణప్రసాద్ లు కోరారు.

## రోటరీ యువజనోత్సవాలు - విద్యార్థినీ విద్యార్థులకు క్విజ్ పోటీలు



గుడివాడ,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) : రోటరీ యువజనోత్సవాలు మూడవ రోజు కార్యక్రమంలో భాగంగా గురువారం జి.వి. పూర్ణ చంద్రరావు రోటరీ భవన్ నందు హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించడమైనది. కాగా ఈ రోజు నిర్వహించిన క్విజ్ పోటీలలో సమకాలీన జాతీయ, అంతర్జాతీయ వివిధ జనరల్ నాలెడ్జ్ అంశాలపై హైస్కూల్ స్థాయిలో విద్యార్థిని విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించడమైనది. కాగ ఈ పోటీల్లో ఎంపిక చేసిన 4 పాఠశాలల విద్యార్థిని విద్యార్థులను 5 టీంలుగా ఈ పోటీలు నిర్వహించడమైనది. ఇంకా ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి జి.కిరణ్ బాబు, కోశాధికారి నరహరిశెట్టి ప్రసాద్, పూర్వాధ్యక్షులు ఏ.సుబ్రహ్మణ్యేశ్వరరావు, పొన్నూరు రామకృష్ణ, కొత్తపల్లి వెంకటేశ్వరరావు, వల్లూరుపల్లి రామకృష్ణ, బలుసు శంకరరావు, క్విజ్ కో-ఆర్డినేటర్ సభ్యులు ఏ.వి.ఎస్.ఎన్ మారుతీకుమార్, ఎన్.వై. మాధవ కుమార్, వి.డి.ఎస్ శంకర్, యలమంచిలి నాగేశ్వరరావు, జ్యోతీశ్వరరావు తదితర రోటరీ సభ్యులు మరియు విద్యార్థిని విద్యార్థులు, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కాగా క్విజ్ పోటీల న్యాయనిర్ణేతగా ఉపాధ్యాయులు కె. శ్రీనివాస్ గారు వ్యవహరించారు.

## గుడివాడ విశ్వభారతిలో వైభవంగా ఏ.ఎన్.ఆర్ శత జయంతి ఉత్సవాలు



గుడివాడ,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) : పద్మవిభూషణ్ డా॥ అక్కినేని నాగేశ్వరరావు గారి 100వ జన్మదినం సందర్భముగా గుడివాడ విశ్వభారతి ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో శత జయంతి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భముగా దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత నట సామ్రాట్ ఏ.ఎన్.ఆర్. సినిమాలలోని పాటలను విశ్వభారతి విద్యార్థినులు ఆలపించగా, పలువురు విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు అలరించాయి. విశ్వభారతి ఏ.ఎన్.ఆర్. భవన్ లో జరిగిన విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆద్యంతం అబ్బురపరిచాయి. ఈ సందర్భముగా విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ మాట్లాడుతూ ఏ.ఎన్.ఆర్ తనతో సోదర భావంగా ఉండేవారని, 1993 నుంచి తన కుటుంబ సభ్యునిగా చూసేవారని, విశ్వభారతి ఉన్నతికి అమూల్యమైన సలహాలు ఇచ్చేవారని, వైజ్‌ఉడ్ స్కూల్ ప్రారంభించటానికి తోడ్పాటునందించారని, ఎన్నో విద్యా సంస్థలలో విద్యాభివృద్ధికి దోహదపడ్డారని, ఎల్లప్పుడు క్రమశిక్షణతో మెలిగేవారని ఏ.ఎన్.ఆర్. తో తన అనుబంధాన్ని తెలియచేశారు. విశ్వభారతి ఎదుగుదలకు ఎంతో కృషి చేసిన డా॥ ఏ.ఎన్.ఆర్. విగ్రహావిష్కరణ త్వరలో ఏ.ఎన్.ఆర్ కుటుంబ సభ్యుల సమక్షంలో విశ్వభారతి ఆవరణలో జరుగుతుందని విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ తెలియచేశారు.

## అన్న క్యాంటీన్ పునః ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యప్రభ





ఏలేశ్వరం,కాకినాడ జిల్లా ,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) : ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ను ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ పునః ప్రారంభించారు. రూ.5 రూపాయలకే, అల్పాహారం, రూ.5లకే భోజనం అందించే ఈ పథకం పునః ప్రారంభం అవ్వడం సంతోషం అని ఎమ్మెల్యే అన్నారు. పేదవారి కడుపు నింపే అన్న క్యాంటీన్ లు ప్రవేశ పెట్టిన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో జనసేన నియోజకవర్గ బాధ్యులు వరుపుల తమ్మయ్య బాబు,పెద్ద సంఖ్యలో ఎన్ డి ఏ శ్రేణులు పాల్గొన్నారు.

## తిరుపతిలో ఈ నెల 27,28,29 తేదీలలో అనేస్తేసియా వైద్యుల రాష్ట్ర సదస్సు



హనుమాన్ జంక్షన్,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) : ఈ నెల 27,28,29, తేదీలలో తిరుపతి శ్రీ కన్వెన్షన్ సెంటర్లో ఆంధ్ర ప్రదేశ్ ఎనస్థిషియ వైద్యుల రాష్ట్ర స్థాయి 33 వ వార్షిక సదస్సు నిర్వహించనున్నట్లు ఎనస్తిషియా వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఉప్పులేటి తారక ప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ 27 వ తేదీన వర్క్ షాప్ నిర్వహిస్తున్నామని, 28 , 29 తేదీలలో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కాన్ఫరెన్స్ ఆర్గనైజింగ్ చైర్మన్ గా డాక్టర్ కె.రాధ , ఆర్గనైజింగ్ సెక్రటరీ గా డాక్టర్ కె ప్రదీప్ కుమార్, డాక్టర్ ఎస్. శ్రీనివాసరావు లు వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి 1000 మందికి పైగా వైద్యులు , ఎనస్థిషియా పి జి విద్యార్థులు పాల్గొంటారని డాక్టర్ ఉప్పులేటి తెలిపారు. 100 మందికి పైగా జాతీయ అంతర్జాతీయ ఫాకల్టీ మెంబర్స్ హాజరవుతున్నట్లు చెప్పారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఐ ఎస్ ఏ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ జె వి దేవిక, నేషనల్ సెక్రెటరీ జనరల్ ఎస్ ఎస్ బజ్వ , వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ గణేష్ ప్రభు , ప్రెసిడెంట్ ఎలక్ట్ డాక్టర్ జె వి దివేషియా, ఐ ఆర్ సి ఎఫ్ చైర్మన్ డాక్టర్ చక్రరావు, అకాడమిక్ చైర్మన్ డాక్టర్ భీమేశ్వర్, ఫాస్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ కామేశ్వరరావు, కుచెలబాబు, డాక్టర్ కిరణ్ బాలా వెంకట్ తదితరులు హజరౌతారని స్టేట్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ యర్రంశెట్టి అచ్యుత రామయ్య తెలిపారు.

## ప్రతి కుటుంబానికి సంక్షేమం....ప్రతి ఇంటికి ప్రభుత్వ ఫలాలు

(మొదటి పేజీ తరువాయి)

అందించాలని నేను, నా మిత్రుడు పవన్ కళ్యాణ్, నరేంద్రమోదీ నిర్ణయించుకున్నాం. ఈ గ్రామంలోనే ప్రజల ఇళ్ల వద్దకు వెళ్లి కలిసి సమస్యలు తెలుసుకున్నాను. మీ సమస్యలు నేరుగా తెలుసుకుని పరిష్కరించడానికే మీ వద్దకు వస్తున్నా. పఠాన్ ఖాజావలి అనే వ్యక్తి ఇంటికి వెళ్లా...ఆయనకు తల్లి, భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. అతని తల్లికి రూ.4 వేలు పెన్షన్ వస్తోంది. కానీ ఆర్థిక ఇబ్బందులతో వారి ఇద్దరి బిడ్డలను చదివించలేకపోయారు... వారిని ప్రభుత్వమే చదివిస్తుంది. ఖాజావలి కుటుంబానికి 2019కి ముందు టీడీపీ ప్రభుత్వంలో ఇల్లు మంజూరైంది...2 బిల్లులు కూడా మంజూరు చేశాం. కానీ వైసీపీ ప్రభుత్వం వచ్చాక రూ.65,150 బిల్లు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారు..

**ఫారమ్ నెం. URC-2**

చాప్టర్ XXI లోని పార్ట్ I కింద
రిజిస్ట్రేషన్ గురించి ఇస్తున్న ప్రకటన
(కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 374(బి) మరియు కంపెనీల రూల్ 4(1) (రిజిస్టర్ చేయడానికి అధికారం) రూల్స్, 2014 ప్రకారం)

1). కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 366లోని సబ్-సెక్షన్ (2) ప్రకారం, పార్ట్ I కింద భాగస్వామ్య సంస్థ అయిన శ్రీ సత్యదేవ పబ్లికేషన్స్‌ను కంపెనీల చట్టం 2013 యొక్క XXI ఆదాయం, షేర్ల ద్వారా పరిమితం చేయబడిన కంపెనీగా రిజిస్టర్ చేసుకోవచ్చని కాకినాడలోని రిజిస్ట్రార్‌కు దరఖాస్తు చేయబడింది.

2). **కంపెనీ ప్రాంతాల యొక్క ప్రధాన వస్తువులు క్రింది విధంగా ఉన్నాయి.**

ఎ) పుస్తకాలు, మ్యాగజైన్‌లు, బ్రోచర్‌లు, కేటలాగ్‌లు, ప్రచార సామగ్రి మరియు ఇతర ప్రింటెడ్ మెటీరియల్‌ల ఉత్పత్తికి మాత్రమే పరిమితం కాకుండా ప్రింటింగ్ మరియు ప్రింటింగ్ వర్క్‌ల వ్యాపారంలో పాల్గొనడం.

బి) వ్యాపారాలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ ఏజెన్సీలు మరియు వ్యక్తులతో సహా వివిధ పరిశ్రమల నుండి ఖాతాదారులకు వారి మార్కెటింగ్, కమ్యూనికేషన్ మరియు సమాచార అవసరాల కోసం ప్రింటింగ్ సేవలను అందించడం.

సి) క్లయింట్లకు గ్రాఫిక్ డిజైన్ సేవలు, టైప్‌సెట్టింగ్ మరియు లేఅవుట్ సేవలను అందించడం, వారి ప్రింటెడ్ మెటీరియల్‌లను దృశ్యమానంగా మరియు వృత్తిపరమైన ప్రదర్శనను నిర్ధారించడం.

డి) క్లయింట్లకు అసాధారణమైన ఫలితాలను అందించడానికి అధునాతన ప్రింటింగ్ టెక్నాలజీలు, మెటీరియల్స్ మరియు టెక్నిక్‌లను ఉపయోగించడం ద్వారా అధిక నాణ్యతతో ముద్రించిన మెటీరియల్‌ల ఉత్పత్తిలో నైపుణ్యం సాధించడం.

ఇ) ఓకట్టింగ్, ఫోల్డింగ్, స్టిచింగ్, ఫర్ఫెక్ట్ బైండింగ్, సాడిల్ స్టిచింగ్ మరియు ఇతర టెక్నిక్‌లతో సహా బైండింగ్ మరియు ఫినిషింగ్ సేవలను అందించడం ద్వారా తయారుచేయడం

ఎఫ్) వారి నిర్దిష్ట అవసరాలు మరియు లక్ష్యాలకు అనుగుణంగా అనుకూలీకరించిన ముద్రణ పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి ప్రచురణకర్తలు, రచయితలు మరియు వ్యాపారులతో సహా క్లయింట్లతో సహకరించడం.

జి) ప్రింటింగ్ పరిశ్రమలో అభివృద్ధి చెందుతన్న ట్రెండ్‌లు మరియు పురోగతులతో అప్‌డేట్‌గా ఉండటానికి క్లయింట్లకు అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడానికి కంపెనీ సామర్థ్యాలు మరియు ఆఫర్‌లను నిరంతరం మెరుగుపరచడం.

హెచ్) బ్యాంకులు, FIs మరియు NBFCల మద్దతుతో ఒక రా మెటీరియల్ బ్యాంక్‌ని సృష్టించడం. కాకినాడలో ప్రింటింగ్ రంగం మరియు ఇతర తయారీ రంగాల ప్రయోజనం.

ఐ) కంపెనీకి సహేతుకమైన లాభాలు పొందేందుకు లాభదాయకంగా ఉండే స్థిర ఆస్తులను కొనుగోలు చేయడం మరియు ఉంచడం.

3) ప్రతిపాదిత కంపెనీకి సంబంధించిన ముసాయిదా మెమోరాండం మరియు ఆర్టికల్స్ యొక్క కాపీని డో.నెం. 10-1-19, రామారావుపేట, రెవెన్యూ వార్డు నెం. 3, కాకినాడ వద్ద కార్యాలయంలో తనిఖీ చేసుకోవచ్చు.

4) ఈ దరఖాస్తుపై అభ్యంతరం వ్యక్తం చేసే ఎవరైనా తమ అభ్యంతరాన్ని వ్రాతపూర్వకంగా ఇది ప్రచురించబడిన తేదీ నుండి ఇరవై ఒక్క (21)రోజుల్లోపు దాని నమోదిత కార్యాలయంలో కంపెనీకి కాపీతో డో.నెం. 10-1-19, రామారావుపేట, రెవెన్యూ వార్డు నెం. 3, కాకినాడ వద్ద రిజిస్ట్రార్‌కు తెలియజేయవచ్చని నోటీసు ఇవ్వబడింది.

దరఖాస్తుదారుల పేర్లు :
1) బాల ప్రసాద్ కోరుమిల్లి
2) గుమ్ములూరి వెంకట రమణమూర్తి

తేది : 20 సెప్టెంబర్, 2024

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188